విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

శుక్రవారం 06 జూన్ 2025 8 పేజీలు

కమ్యూనిస్టు పాలనతోనే పేదలకు న్యాయం

- సీపీఐ రాష్ట్ర, జిల్లా మహాసభలను విజయవంతం చేయండి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : భారత కమ్యూనిస్ట్ పార్టీ పాలనతోనే పేదలకు న్యాయం జరుగుతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య అన్నారు. గురువారం యర్రగొండపాలెంలోని షాదీఖానాలో సీపీఐ నియోజకవర్గ 4వ మహాసభ నిర్వహించారు. ఈ సభకు పూర్ణకంటి తిరుమలయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ నాయకులు నిర్వహించే ఈ కార్యక్రమాలు జనంలోకి వెళ్తాయి తద్వారా పాలకవర్గాలకు బుద్ధి చెప్పడానికి అవకాశం వస్తుందన్నారు. బూర్జువా పార్టీల నాయకులు కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలు సచ్చిపోయాయని చెబుతారో వారికి ఒంగోలులో జరిగే రాష్ట్ర మహాసభలో ఎర్రదండు కవాతు తొక్కి పాలకవర్గాలకు చూపించాలని అన్నారు. రాబోయే 2029 ఎన్నికల నాటికి దోపిడీ పాలకవర్గాలను బద్దలు కొట్టి, రాజకీయ ప్రత్యామ్నాయాన్ని రాష్ట్రంలో నిర్మాణం చేపడతాం అన్నారు. విద్య, వైద్యం, ఉపాధి, పంటకు గిట్టుబాటు ధర, పొలాలకు సాగునీరు, బీడు భూములు పండాలి, కూలీలకు కూలి పెరగాలి, మహిళలకు రక్షణ కల్పించాలన్న లక్ష్యంతో మనం ముందుకు సాగాలన్నారు. అధికారంలోకి వచ్చిన ప్రజా నాయకులు వారి వ్యాపారాలు కాపాడుకోవడానికి తప్పా ప్రజల సమస్యల మీద పనిచేసే నాయకుడే లేడని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి హామీలు ఇచ్చేటప్పుడు తెలియదా బడ్జెట్ ఎంత ఉంది, 14 లక్షల కోట్లు అప్పు ఉన్న సంగతి ముందు తెలియదా అని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను వెంటనే అమలు పరచాలని ఆయన అన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన పోరాడేది సిపిఐ అని,పేదలకు అండగా ఎర్రజెండా ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. ఈ నెల 21నుంచి 23 తేది వరకు దర్శిలో పార్టీ జిల్లా మహా సభలు జరుగుతాయని, ఆగస్టు నెలలో రాష్ట్ర మహా సభలు ఒంగోలులో జరుగుతాయని, అధిక సంఖ్య లో తరలి రావాలని పిలుపు నిచ్చారు. దళితులు అట్టడుగు వర్గాల వారికి భూములు ఇళ్ల స్థలాలు పంపిణి చేయించడంలో పార్టీ ఎన్నో ఉద్యమాలు చేపట్టిందన్నారు. మోడీ మిగతా 2 లో ...

ప్రకృతిని కాపాడుకుంటేనే
మానవ మనుగడ

రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ పి.కృష్ణయ్య

విశాలాంధ్ర-మద్దిపాడు : ప్రకృతిని కాపాడుకుంటేనే మానవ మనుగడ సాధ్యమని రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ పి.కృష్ణయ్య (రిటైర్డ్ ఐ.ఏ.ఎస్) అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మద్దిపాడు మండలం గుండ్లపల్లి గ్రోత్ సెంటర్లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ.తమీమ్ అన్సారియా, స్థానిక శాసనసభ్యులు బీ. ఎన్. విజయ్ కుమార్‌లతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ మన ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉండాలంటే మనం పీల్చుకునే గాలి స్వచ్ఛమైనదిగా ఉండాలని అన్నారు. పచ్చదనాన్ని పెంచుకుంటూ పర్యావరణాన్ని కాపాడుకుంటేనే స్వచ్ఛమైన గాలి మనకు లభిస్తుందన్నారు. ఈ దిశగా ప్రతి ఒక్కరు తమ వంతు మిగతా 2 లో ...

శ్రీ మదన వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం 4 లో..

'పి-4' మార్గదర్శిల నమోదులో
ప్రథమ స్థానం

కలెక్టర్ జె.వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : పి-4 మార్గదర్శిల నమోదులో బాపట్ల జిల్లా 60 శాతం పురోగతి సాధించి రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పి-4, యోగాంధ్ర, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలపై అనుబంధ శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లతో గురువారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. మార్గదర్శిలతో గ్రామస్థాయిలో సమావేశాలు నిర్వహించి పి-4 అమలుపై ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ చెప్పారు. ఇప్పటి వరకు మూడు వేలమంది మార్గదర్శిలు పి-4లో నమోదైనట్లు చెప్పారు. బంగారు కుటుంబాలను మార్గదర్శిలు ఎంపిక చేసుకోవడం, దత్తత చూసుకోవడంపై అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ఎంపీడీవో, తహసీల్దార్, డిప్యూటీ ఎంపీడీవో, డిప్యూటీ తహసీల్దార్, వెలుగు మిగతా 2 లో ...

15న కిడ్స్ ఫ్యాషన్ వీక్ సీజన్ వన్ బ్రోచర్ ఆవిష్కరణ 2 లో..

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్

విశాలాంధ్ర - బాపట్ల : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని బాపట్ల పార్లమెంట్ సభ్యులు, హోమ్ వ్యవహారాల స్టాండింగ్ కమిటీ సభ్యులు, లోక్ సభ ప్యానల్ స్పీకర్ తెన్నేటి కృష్ణ ప్రసాద్ తెలిపారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బాపట్ల మండలం సూర్యలంక దగ్గర నగరవనంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, ఆప్కో చైర్మన్ డా.సజ్జల హేమలత, జిల్లా అటవీ శాఖ అధికారి కె.వినోద్ కుమార్, జిల్లా అధికారులు, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి పి. గ్లోరియా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా పార్లమెంటు సభ్యులు, జిల్లా కలెక్టర్ మరియు జిల్లా అధికారులు నగరవనంలో చెట్లను నాటారు. అనంతరం జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పర్యావరణ పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజా ప్రతినిధులు,అధికారులు, ప్రజలు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, మొక్కలను నరికి వేయడం వలన ప్రపంచంలో ఒక తీవ్రమైన పరిస్థితి ఏర్పడిందని అదే గ్లోబల్ వార్మింగ్ అని ఆయన అన్నారు. గ్లోబల్ వార్మింగ్ వలన సునామి లాంటివి ఏర్పడ్డాయని అన్నారు. వర్షాకాలంలో ఎండలు, ఎండాకాలంలో వర్షాలకు కారణం గ్లోబల్ వార్మింగ్ అని ఆయన అన్నారు. భూమాత మానవునికి కావలసిన అన్ని సౌకర్యాలు ఇచ్చిందని ఆయన తెలిపారు. గ్లోబల్ వార్మింగ్ ద్వారా పాడైపోయిన వాతావరణాన్ని పూర్వ స్థాయికి తీసుకురావడానికి మొక్కలు నాటాలన్నారు. కార్యాలయాలు, పాఠశాలలో, రోడ్లకు ఇరువైపులా, ఖాళీ ప్రదేశాలలో,కాలువల దగ్గర మొక్కలు నాటాలన్నారు. జిల్లాలో గ్రానైట్ తవ్వకాల కారణంగా ఆ ప్రదేశాలను గుంటలమయం చేశారని, ఆ ప్రాంతంలో మొక్కలు నాటాలని భావితరాలకు మంచి వాతావరణాన్ని అందించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి మాట్లాడుతూ, ప్రకృతిని కాపాడుకోవలసిన అవసరం ఉందని తెలిపారు.అదే విధంగా కాలుష్యాన్ని నివారించడం, పర్యావరణ సమతుల్యతను నిర్వహించడం లక్ష్యాలుగా పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ఈ ఏడాది ప్రపంచ వ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం అనే అంశంతో పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ ను పూర్తిగా నిర్మూలించాలన్న లక్ష్యంతో కృషి జరుగుతోందని, ఇందులో మనమందరం భాగస్వాములు కావాలని ఆయన అన్నారు. ప్లాస్టిక్ కాలుష్యం వల్ల పర్యావరణపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోందని మిగతా 2 లో ...

15న కిడ్స్ ఫ్యాషన్ వీక్ సీజన్ వన్

విశాలాంధ్ర- ఒంగోలు : ఈనెల 15వ తేదీన ఒంగోలు రవి ప్రియ మాల్ ఆవరణలో విక్కీ మీడియా వారి ప్రకాశం కిడ్స్ ఫ్యాషన్ వీక్, సీజన్ వన్ నిర్వహిస్తున్నట్లు నిర్వాకుడు ఎన్.వరుణ్ కుమార్ తెలిపారు. కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్‌ను లైవ్ స్టాక్ డెవలప్మెంట్ ఏజెన్సీ చైర్మన్ రియాజ్, రవిశంకర్ గ్రూప్ ఛైర్మెన్ జనసేన నాయకులు కంది రవిశంకర్ ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ఒంగోలులో ప్రథమంగా ప్రకాశం కిడ్స్ ఫ్యాషన్ వీక్ సీజన్ వన్ ఒంగోలులో నిర్వహించడం అభినందనీయమని అన్నారు. విక్కీ మీడియా నిర్వాహకుడు ఎన్ వరుణ్ కుమార్ నిర్వహించే కిడ్స్ ఫ్యాషన్ వీక్ ను జయప్రదం చేయాలని కోరారు. నిర్వాకుడు వరుణ్ కుమార్ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ ఫీజు 199 చెల్లించి ఈనెల 12వ తేదీ లోపు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎన్ కార్తీక్, నరసింహ,జనసేన నాయకులు పాల్గొన్నారు. వివరాలకు 918712375661 నంబర్‌ను సంప్రదించాలని వారు కోరారు.

కొండారెడ్డి, రామారావుల మృతి బాధాకరం

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని చెరువుకొమ్ముపాలెం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు జెడ్డు కృష్ణారెడ్డి తండ్రి కొండారెడ్డి అనారోగ్యంతో, పొన్నలూరు అంబేద్కర్ నగర్‌కు చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు వలేటి రామారావు గుండెపోటుతో బుధవారం మృతి చెందారు. దీంతో జడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ దుద్దుగుంట మల్లికార్జున రెడ్డి గురువారం ఇరువురి మృతదేహాలను సందర్శించి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గం ప్రచార కమిటీ అధ్యక్షులు పల్నాటి వెంకటేశ్వర రెడ్డి, వైఎస్సార్ సీపీ మాజీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, జేసీఎస్ మాజీ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి ఉన్నారు.

పర్యావరణ దినోత్సవం

విశాలాంధ్ర-చీమకుర్తి : జూన్ 5న పర్యావరణ దినో త్సవం సందర్భంగా చీమకుర్తిలో చీమకుర్తి పురపాలక సంఘం ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు 500 టేకు చెట్లను, 500 తురాయి, 500 వివిధ రకాల మొక్కలను తీసుకొచ్చి చీమకుర్తి పురపాలక సంఘం ఆవరణలో టేకు చెట్లను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామకృష్ణయ్య,టౌన్ టిడిపి అధ్యక్షులు గొల్లపూడి సుబ్బారావు,సీనియర్ నాయకులు కాట్రగడ్డ రమణయ్య, కందిమళ్ళ గంగాధర్ రావు,గొల్లపూడి కోటేశ్వరరావు, వైసీపీ నాయకులు గోవరపు చంద్ర రాజ్యలక్ష్మి ,ఆముదాల రాంబ్రహ్మం తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

కమ్యూనిస్టు పాలనతోనే పేదలకు న్యాయం



(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తుందని, రైతులను ఆదుకోవడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. కూటమి ప్రభుత్వం కూడా ఎన్నికల హామీలను నెరవేర్చలేకపోయిందని ఆయన అన్నారు. తొలుత పార్టీ జెండాను సీనియర్ నాయకులుటీసీహెచ్ చెన్నయ్య ఆవిష్కరించారు. అనంతరం నియోజకవర్గ సమితి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు దేవండ్ల శ్రీనివాస్, చజి.గురునాథం, కె.వి.కృష్ణ గౌడ్, ఎం సాంబశివరావు, దాసరి మల్లికార్జున, బాణాల రామయ్య, నక్కా తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనాన్ని పెంచుదాం

కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర-ఒంగోలు : పర్యావరణాన్ని కాపాడుకోవడానికి పచ్చదనాన్ని పెంచడంపై ప్రతి ఒక్కరూ దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా 'వన మహోత్సవం 'కార్యక్రమంలో భాగంగా గురువారం ఒంగోలు మినీ స్టేడియం ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఒంగోలు మేయర్ గంగాడ సుజాతలతో కలిసి ప్రాంగణంలో మొక్కలు నాటారు. కలెక్టర్ మాట్లాడుతూ కాలుష్య కారక ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలనే లక్ష్యంతో ఈ ఏడాది ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ దినోత్సవం ఒక్కరోజే ఒక కోటి మొక్కలు నాటేలా ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ప్రకాశం జిల్లాలో నాలుగు లక్షల పదివేల మొక్కలు ఒక్కరోజే నాటేలా కార్యాచరణ రూపొందించామన్నారు. ఈ ఏడాదిలో జిల్లాలో 35 లక్షలకుపైగా మొక్కలు నాటేలా దృష్టి పెట్టామన్నారు. తద్వారా జిల్లాలో ప్రస్తుతం 36శాతంగా ఉన్న అటవీ విస్తీర్ణాన్ని ఏడాది 50 శాతానికి పెంచేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. నూకసాని బాలాజీ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవటంపైనే మానవజాతి మనుగడ ఆధారపడి ఉందన్నారు. ఈ విషయాన్ని ఆనాడే అశోక చక్రవర్తి గుర్తించి రోడ్లకు ఇరువైపులా మొక్కలు నటించినట్లు చెప్పారు. మేయర్ మాట్లాడుతూ ఒంగోలు కార్పొరేషన్ పరిధిలో పచ్చదనాన్ని పెంచేందుకు ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. అనంతరం వారికి మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ (సోషల్ ఫారెస్ట్) రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, స్టెప్ సీఈఓ శ్రీమన్నారాయణ, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయంలోనూ :

స్థానిక కేంద్రీయ విద్యాలయంలోనూ జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. ' ఏక్ పేడ్ మా కే నామ్ (తల్లి పేరుతో ఒక మొక్క) 'అనే నినాదంతో కలెక్టర్ తో కలిసి విద్యార్థులు కూడా మొక్కలు నాటారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం ఒక అలవాటుగా, బాధ్యతగా చిన్ననాటి నుంచే చేసుకోవాలన్నారు.

ప్రకృతిని కాపాడుకుంటేనే మానవ మనుగడ

(మొదటిపేజీ తరువాయి)

బాధ్యత నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూ కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడుకోవడానికి మొక్కలు పెంచడమే పరిష్కారమని అన్నారు. జిల్లాలో ప్రస్తుతం 36శాతం ఉన్న అటవీ విస్తీర్ణాన్ని 50 శాతానికి పెంచేలా ఈ ఏడాది కార్యాచరణ ప్రణాళిక రూపొందించామన్నారు. భావితరాలకు మంచి భవిష్యత్తుతో పాటు స్వచ్ఛమైన గాలి, నీరు ఉండేలా పర్యావరణాన్ని కూడా వారసత్వంగా అందించాల్సిన అవసరం సమాజంలోని ప్రతి ఒక్కరిపైన ఉందన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యంపై ప్రతి ఒక్కరు స్పృహ కలిగి ఉండాలని అన్నారు. కాలుష్య కారకాలైన ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుగా తమ ఇంటి నుంచే చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తామని ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారి చేత అతిథులు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పి.డి. జోసఫ్ కుమార్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈ.ఈ. రాఘవరెడ్డి, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీప్రసన్న, ఇతర అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

'పి-4' మార్గదర్శిల నమోదులో ప్రథమ స్థానం

(మొదటిపేజీ తరువాయి)

ఏపీఎంలు కమిటీగా ఏర్పడి సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ ప్రక్రియను క్షేత్రస్థాయిలో అమలు చేసే బాధ్యత మండల స్థాయి అధికారులపై ఉందన్నారు. ముందుగా ఏడాది వార్షికాదాయం రూ.50 లక్షలకు మించి, చట్టబద్ధంగా పన్ను చెల్లించే వారినే మార్గదర్శులుగా నమోదు చేయాలన్నారు. ముందస్తుగా బంగారు కుటుంబాలకు అవసరతలు, సహాయం ఎలా కావాలో, ఎలాంటి సహాయం కోరుతున్నారో గుర్తించి, మార్గదర్శులతో అనుసంధానించాలన్నారు. తద్వారా మార్గదర్శులు ఎలా సహాయం చేస్తున్నారో, బంగారు కుటుంబాలకు అవసరతలు తీరుతున్నాయా, మరి ఏదైనా అవసరం ఉందేమో అనే అంశాలపై దస్త్రాలలో పొందుపరచాలన్నారు. అలాగే మార్గదర్శులు, బంగారు కుటుంబాలను అనుసంధానిస్తూ గ్రామ స్థాయిలో వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేయాలన్నారు. బల్లికురవ, జెపంగులూరు మండలాలలో నూరు శాతం మార్గదర్శిల నమోదు పూర్తి చేయడంపై సదరు అధికారులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.యువ జనాభా పెరుగుదల కొరకు ఏపీలో పిల్లలను కనడంపై రాష్ట్ర ప్రభుత్వం సూచించిన ప్రజాభిప్రాయ సేకరణ లక్ష్యాలను చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు. భారత్ జిడిపి ఏడు శాతం ఉండటంతో ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందన్నారు. ఈ నేపథ్యంలో సంపదను సమకూర్చుకోవడానికి యువత కొరత ఉందన్నారు. అందుకే పిల్లల జననాల నిష్పత్తి పెరగాలన్నారు. తొమ్మిది ప్రశ్నలతో ప్రజాభిప్రాయాన్ని సేకరించడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. జిల్లా నుంచి రెండు లక్షల మంది ప్రజల అభిప్రాయాలు తెలియపరిచేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయాల స్థాయిలో లక్ష్యాలు నిర్దేశించి అభిప్రాయాలను వెల్లడించేలా పర్యవేక్షించాలన్నారు. ప్రజాభిప్రాయం మేరకు ప్రభుత్వ విధివిధానాలకు రూపకల్పన చేయనున్నట్లు వివరించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మడ అడవుల మొక్కలు నాటడానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జులై నెలలో బాపట్ల జిల్లాకు రానున్నారని కలెక్టర్ చెప్పారు. ఐటిసి కంపెనీ 80,000 మొక్కలను ఉచితంగా పంపిణీ చేస్తుండగా, ఆ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి పాల్గొంటారన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించ దానికి 70 కిలోమీటర్ల బాపట్ల తీర ప్రాంతం వెంబడి మడ అడవుల మొక్కలను పెంచాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యాలను నిర్దేశించిందన్నారు. 2029 సంవత్సరం నాటికి 30శాతం పచ్చదనం పెరగడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళు తుందన్నారు. జిల్లాలో 3,300 హెక్టార్లలో మొక్కలు నాటాలని లక్ష్యం కాగా, అందులో 2,300 హెక్టార్లలో ఉద్యాన వన మొక్కలు నాటాలన్నారు. ఈ నేపథ్యంలో అటవీశాఖ నర్సరీల ద్వారా 4.13లక్షల మొక్కలు సిద్ధంగా ఉంచామన్నారు. సముద్రతీర ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా 86 వేల ఎకరాలలో కేవలం మడ అడవుల మొక్కలు నాటాలన్నారు. సిపిఓ శ్రీనివాసరావు, డీఆర్డీఏ పీడీ శ్రీనివాస్, డ్వామా పిడి విజయలక్ష్మి, సమగ్ర శిక్ష అభియాన్ ఏపీసి నాగిరెడ్డి, డిఇఓ పురుషోత్తమరావు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

(మొదటిపేజీ తరువాయి)

ఆయన అన్నారు. ప్లాస్టిక్‌ని జీవన శైలి నుండి నిషేధించుకోవడం చాలా అవసరమని తెలిపారు. మొక్కలు నాటాలి, అడవులను పెంచాలన్నారు. యూరప్ లో వాతావరణం చాలా చల్లగా ఉంటుందని, గ్లోబల్ వార్మింగ్ వలన యూరప్ లో వాతావరణంలో మార్పులు చోటు చేసుకుంటున్నాయని ఆయన తెలిపారు. చెట్లను నరకడం వలన కరువు కాటకాలు ఏర్పడుతున్నాయని, మన స్వార్థం వల్ల పర్యావరణాన్ని నాశనం చేస్తున్నామన్నారు. రాబోవు రోజుల్లో జీవనదులన్నీ ఎండిపోయే పరిస్థితి ఉందని ఆయన తెలిపారు. ఈ పరిస్థితులను తప్పించుకోవడానికి ప్రతి ఒక్కరు విరివిగా చెట్లు నాటి వాటిని పరిరక్షించాలని ఆయన తెలిపారు.ప్రజలందరూ వారింట్లోని చెత్తను తడి చెత్త, పొడి చెత్త, ప్రమాదకల చెత్తను వేరుచేసి పారిశుధ్య కార్మికులకు ఇవ్వాలని తెలిపారు. సేకరించిన చెత్తను పారిశుద్ధ్య కార్మికులు ఎక్కడపడితే అక్కడ వేయకుండా ఎస్ డబ్ల్యు పిసి కేంద్రాలలో వేయాలని ఆయన తెలిపారు. కుళ్ళ శుభం ఉన్న వాటిని ఎరువు కింద తయారు చేసి పొలాలకు అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్లాస్టిక్ వస్తువులను కొనేవారికి అందజేసి ఆ మొత్తము స్వయం సహాయక సంఘాలకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని 477 పంచాయతీలలో సోలార్ సిస్టం ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవడమైనదని ఆయన తెలిపారు. ఈ విధంగా పర్యావరణాన్ని కాపాడు కుంటూ భవిష్యత్ తరాలకు మంచి ఆరోగ్యాన్ని, ఆనందాన్ని, ఆహ్లాదకర వాతావరణాన్ని అందించేలా మనందరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బాపట్ల శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ పర్యావరణం పై గోడపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమానికి హాజరైన ప్రజాప్రతినిధులకు, అధికారులకు అటవీ శాఖ వారు జ్ఞాపికలను బహూకరించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, అటవీ శాఖ సిబ్బంది, స్వయం సహాయక గ్రూపు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మానవ మనుగడకు మొక్కలు జీవనాధారం

కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ 'ఉగ్ర'

విశాలాంధ్ర-పామూరు : మానవ మనుగడకు మొక్కలు జీవనాధారం అని, మొక్కలు నాటి పరిరక్షించాల్సిన బాధ్యతలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. గురువారం ప్రపంచ వన మహోత్సవంలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ఆధ్వర్యంలో మండలంలోని లక్ష్మీ నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి కార్యక్రమాన్ని ఉగ్ర నరసింహారెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మొక్కలు పెంచకపోవడం, చెట్లను నరకడం, ప్లాస్టిక్ వినియోగం, ప్రకృతిని విస్మరించడం వలన అనేక విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నామన్నారు. వాతావరణం సమతుల్యం కోసం ప్రతి ఒక్కరు మొక్కలు పెంచాలన్నారు. త్వరలోనే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మిగిలిపోయిన ప్రహరీ గోడ నిర్మాణము చేపట్టాలని అధికారులకు సూచించారు. డ్వామ ప్రాజెక్ట్ డైరెక్టర్ జోసెఫ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో 20 లక్షల మొక్కలు పంపిణీ చేయుటకు నర్సరీలు సిద్ధం చేశామన్నారు. ఖాళీ ప్రదేశాలలో, పొలం గట్లపైన మొక్కలు పెంచుకోవడానికి ఆసక్తి చూపిన వారికి ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. కనిగిరి నియోజకవర్గంలో జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద 16 కోట్ల రూపాయలతో సిమెంట్ రోడ్లు, 1200 నీటి కుంటలు, గోకులం షెడ్లు నిర్మించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, రిలయన్స్ జిల్లా అధికారి వెంకట్, డిఆర్ఓ ఏ వెంకటసుబ్బయ్య, ఎంపీటీసీ బొల్లా నరసింహారావు పదుచు మళ్ళీ ప్రభాకర్ చౌదరి, చౌదరి, ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య, సర్పంచ్ మన్నేపల్లి విజయ్ శేఖర్, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు మస్తాన్ రావి, ప్రధానోపాధ్యాయులు మండల టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

మలేరియా వ్యతిరేక మాసోత్సవాల ర్యాలీ

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : దోర్నాల మండలం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కొర్రప్రోలు, పెద్ద మంతనాల చెంచు గూడెంలలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, జిల్లా మలేరియా అధికారి యన్.మధుసూదన రావు ప్రకాశం జిల్లాల ఆదేశాల మేరకు కొర్రపోలు వైద్యాధికారి డాక్టర్ ఎ.శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో మలేరియా వ్యతిరేక మాసోత్సవాల సందర్భంగా సమావేశం మరియు ర్యాలీ నిర్వహించారు. జూన్ మాసం అంతా ఈ కార్యక్రమం జరుగు తుంది అని కూడా చెప్పారు. ఇంట్లో మరియు పరిసరాలలో నిల్వ నీరు లేకుండా చూసుకోవాలని ప్రతి శుక్రవారం నిల్వ నీరు పారబోసి శుభ్రంగా తుడిచి ఎండబెట్టి వాడుకోవాలని సూచించారు. ఈ కార్యమంలో వైద్యాధికారి డాక్టర్ శంకర్ రెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్ సి హెచ్. రమేష్ బాబు, మలేరియా సూపర్వైజర్ కందుల ఇశ్రాయేలు, సీ. హెచ్. ఓ. గౌస్ మొహిద్దీన్, సూపర్వైజర్ మస్తాన్ బీ, ఏ. యన్.యం. లక్ష్మీ దేవి, ఆశాలు, వైద్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

విశాలాంధ్ర-ఒంగోలు : జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు డాక్టర్ నిడమనూరి సూర్య కళ్యాణ్ చక్రవర్తి గురువారం మొక్కలు నాటారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒంగోలులోని వివిధ ప్రాంతాల్లో మొక్కలు నాటారు. చెన్నకేశవ నగర్ నుంచి బీజేపీ కార్యకర్తలు, క్విస్ కళాశాల ఎన్ ఎస్ ఎస్, ఎన్‌సీసీ విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. విరాట్ నగర్, వెంగముక్కపాలెం, సర్వేరెడ్డి పాలెం, క్విస్ కళాశాలలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. గ్రామస్తులకు మొక్కలు పంపిణీ చేసి పర్యావరణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సూర్య కళ్యాణ్ చక్రవర్తి ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, వాటిని సంరక్షించాలి అని అన్నారు. దాని ద్వారా గ్లోబల్ వార్మింగ్ తగ్గి సకాలంలో ఋతుపవనాలు వచ్చి సకల జీవరాశి సమతుల్యత ఏర్పడుతుందని అన్నారు. హరిత ఆంధ్ర ప్రదేశ్ వికసితభారత్ నిర్మాణాన్ని సాధించడంలో భాగంగా ప్రతి పౌరుడు పర్యావరణ పరిరక్షణలో పాల్గొని కాలుష్య వ్యర్థాలను, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తూ, నీరు, విద్యుత్తు వంటి వనరులని దుర్వినియోగం చెయ్యకుండా ప్రతి ఒక్కరు కాపాడాలని అన్నారు. క్విస్ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్, ఎన్‌సీసీ ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు అంత తమ ఇళ్ళలో కూడా మొక్కలు నాటాలని, ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు సెగ్గం శ్రీనివాస్,కార్పొరేటర్ మలగా రమేష్, బిజెపి నాయకులు, క్విస్ కళాశాల ఎన్ ఎస్ ఎస్, ఎన్ సీ సీ క్యాడెట్లు పాల్గొన్నారు.

ఎంపీడీవోగా హనుమంతరావు బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-పీసీపల్లి : పీసీపల్లి నూతన ఎంపీడీవోగా ఎన్‌వీఎల్ హనుమంతరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన హనుమంతునిపాడు ఎంపీడీవోగా విధులు నిర్వర్తిస్తూ బదిలీపై పిసీపల్లి మండలానికి వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ ఇన్చార్జ్ ఎంపీడీవోగా విధులు నిర్వర్తించిన ప్రభాకర్ శర్మ కనిగిరి ఎంపీడీవోగా బదిలీ అయ్యారు. అనంతరం హనుమంతరావు మాట్లాడుతూ మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. నీటి సమస్యలు పారిశుద్ధ్యం అంశాలపై దృష్టి సారించడం జరుగుతుందన్నారు. నూతన ఎంపీడీవోను మండల పరిషత్ అధికారులు సన్మానించారు.

నీటిని వృథా చేయొద్దు

విశాలాంధ్ర-ఒంగోలు : అంతర్జాతీయ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమంలో భాగంగా స్త్రీ శిశుసంక్షేమ శాఖ వారి సూచన మేరకు ఒంగోలులోని ఆంధ్రప్రదేశ్ మహిళాభ్యుదయ సమితిచే నడపబడుతున్నశక్తి సదన్‌లో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తామని, ప్రతి నీటిని వృధా చేయకుండా ఆదా చేస్తామని చెట్లు నాటి పెంచుతామని పర్యావరణాన్ని కాపాడతామని ప్రమాణం చేసి ప్రాంగణం బయట మొక్కలు నాటడం జరిగింది. పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ మహిళాభ్యుదయ సమితి రాష్ట్ర అధ్యక్షురాలు తేళ్లఅరుణ, కోశాధికారి బీరం అరుణ, మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి వారి నైతిక బాధ్యత అని పర్యావరణాన్ని పరిక్షించుకోలేకపోతే సమాజం మనుగడే లేదని అందరూ దీన్ని బాధ్యతగా చేపట్టాలని కోరారు. హోమ్ కమిటీ మెంబర్, ఎక్స్ ఎంపీపీ చిరు తోటి నరసమ్మ, హోమ్ సిబ్బంది చల్ల కనకదుర్గ, ఒంటేరు మలన్, గుంటుపల్లి శ్రీదేవి, పి.నాగేంద్రమ్మ పాల్గొన్నారు.

రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే 'ఉగ్ర'

విశాలాంధ్ర - కనిగిరి : స్థానిక కొత్తూరులోని నరాల మురళికి చెందిన సితార నూతన రెస్టారెంట్‌ను గురువారం ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

6వ తరగతి ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-ఒంగోలు : పి యమ్. శ్రీ.జవహర్ నవోదయ విద్యాలయ ఒంగోలులో 2026-27వ విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశము పొందేందుకు ఒంగోలు, చీరాల, కందుకూరు, అద్దంకి, వేటపాలెం, గుడ్లూరు వోలేటివారిపాలెం, పొన్నలూరు, లింగసముద్రము, సింగరాయకొండ, ఉలవపాడు, టంగుటూరు, జరుగుమల్లి, కొండె పి.చీమకుర్తి, సంతనూతలపాడు, మద్దిపాడు, నాగులుప్పలపాడు, కొత్తపట్టణము, సంతమాగులూరు, కోరిశపాడు, జె.పంగులూరు, మార్టూరు, యద్దనపూడి, బల్లికురవ, పర్చూరు, ఇంకొల్లు, కారంచేడు, చిన్న గంజాము 29 మండలాలనుండి ప్రభుత్వ, ప్రభుత్వముచే గుర్తింపు పొందినపాఠశాలలో 5వ తరగతి చదువుచున్న (2025-26) విద్యార్థులనుండి నవోదయ విద్యాలయ సమితి వెబ్ సైట్ నుండి డౌన్ లోడ్ చేసుకున్న దరఖాస్తు ఫారములను ఆన్ లైన్ ద్వారా మాత్రమే చేసుకోవాలని జవహర్ నవోదయ విశ్వవిద్యాలయం ఒంగోలు ప్రిన్సిపల్ శివరాం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డౌన్ లోడ్ చేసుకున్న దరఖాస్తు ఫారములను 5వ తరగతి చదువుచున్న పాఠశాల ప్రధానోపాధ్యాయునిచే ధృవపరచి ఆన్ లైన్‌లో మాత్రమే ఉచితముగా అప్ లోడ్ చేయవచ్చును. ఆన్ లైన్‌లో దరఖాస్తు ఫారములను అప్ లోడ్ చేసేందుకు మొబైల్, లాప్ టాప్, టాబ్లెట్ మొదలగు వాటిని ఉపయోగించుకొనవచ్చును.

ఆన్ లైన్‌లో అప్ లోడ్ చేసేటప్పుడు నవోదయ విద్యాలయ సమితి వెబ్ సైట్ నుండి డౌన్ లోడ్ చేసుకున్న దరఖాస్తు ఫారములో పొందుపరచిన నియమాలను విద్యార్థులు, తల్లిదండ్రులు జాగ్రత్తగా గమనించి అప్ లోడ్ చేయవలెను. ఆన్ లైన్‌లో అప్లోడ్ చేసేటప్పుడు నవోదయ విద్యాలయ సమితి వెబ్ సైట్ నుండి డౌన్ లోడ్ చేసుకున్న దరఖాస్తు ఫారములో పొందుపరచిన నియమాలను విద్యార్థులు, తల్లిదండ్రులు జాగ్రత్తగా గమనించి అప్లోడ్ చేయవలెను. 3వ తరగతి (2023-2024) 4వ తరగతి (2024-2025), 5వ తరగతి 2025-2026, ప్రభుత్వ, ప్రభుత్వముచే గుర్తింపు పొందిన పాఠశాలలో ఉత్తీర్ణత పొంది ఉండాలి. 01-05-2014 నుండి 31-07-2016లలో పుట్టిన వారై ఉండాలన్నారు. అప్ లోడ్ చేసుకునేందుకు చివరి తేదీ: 29-07-2025. పరీక్షతేది : 13.12.2025 ఉదయము 11:15 నుండి 1:00 వరకు.

రేషన్ బియ్యం తూకంలో తేడా రానివ్వొద్దు

విశాలాంధ్ర-ముండ్లమూరు : రేషన్ డీలర్లు చౌక దుకాణాల్లో ఖచ్చితమైన తూకానికి రేషన్ బియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేయాలని తహసిల్దార్ ఎల్ లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని వేంపాడులో గల రేషన్ దుకాణాన్ని గురువారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులకు కేటాయించిన మొత్తం బియ్యాన్ని అందించాలన్నారు. బియ్యాన్ని దారి మళ్లించడం జరిగితే వారిపై కఠినమైన చర్యలు తప్పవన్నారు. నిండిన వృద్ధులు, దివ్యాంగులపై ప్రత్యేక దృష్టితో ప్రతి నెల వారి ఇంటి వద్దకే బియ్యం పంపిణీ చేయాలని ఆయన ఆదేశించారు. ఎంఆర్ఐ పివిఎస్ఆర్ మూర్తి, వీఆర్వోలు కేదయానందం, బి గురవయ్య పాల్గొన్నారు.

ఒరిజినల్ ఇంటి డాక్యుమెంట్ పోయినది

ఒంగోలు టౌన్ బిలాల్ నగర్‌లో నివాసముంటుంటున్న **షేక్ జరీనా, భర్త అబ్దుల్‌కలాం** అను నేను యావన్మందికి తెలియజేయుట ఏమనగా నా తండ్రి గారైన **(లేటు) ఎండి. జాఫర్ హుస్సేన్‌కు** చెందిన రూరల్ **సర్వేనంబర్ 109** దరిమిలా మున్సిపాలిటీలో చేరిన 3వ వార్డు,1వ బ్లాక్, టిఎస్ నంబర్ 3,డోర్ నంబర్ 37-2-60 ఇస్లామ్ పేట, ఒంగోలు ఇంటిలో ఉత్తరం వైపు మిద్దె నా పేర **31-07-2010 తేదీ** గల రిజిస్టార్ **దస్తావేజు నంబర్ 12280/2010**గా నాపేర రిజిస్టర్ చేసియున్నారు. సదరు ఒరిజినల్ సెటిల్ మెంట్ దస్తావేజు **తేదీ: 01-06-2025**న నా ఇంటి నుండి ఒంగోలు లాయర్ పేటలో మా ప్లీడర్ గారైన కరవది రాఘవరావు గారికి ఇచ్చుటకు ఒక సంచిలో పెట్టుకుని ఆటోలో వెళ్లి ప్లీడర్‌గారి ఇంటి వద్ద చూసుకొనగా నా స్థిరాస్థి సెటిల్‌మెంట్: డీడ్ **31-07-2010 డాక్యుమెంట్ నంబర్ 12280/2010** గల దస్తావేజు ఉంచిన సంచి కనపడలేదు. ప్లీడర్‌గారి ఇంటి వద్ద నుండి బిలాల్ నగర్‌లోని నా ఇంటిలోను, చుట్టుపక్కల విచారించినను కనపడలేదు. కావున నాకు చెందిన స్థిరాస్తి సెటిల్‌మెంట్ ఒరిజినల్ డాక్యుమెంట్ **తేదీ: 31-07-2010 , డిఎ నంబర్ 12280/2010** ఎవరికైన దొరికిన ఎడల ఈ క్రింది అడ్రస్సులోని నా ఇంటికి చేర్చ ప్రార్థన.

షేక్ జరీనా, భర్త అబ్దుల్ కలాం
డోర్ నంబర్: 28-49-88 మసీదు పక్క వీధి,
బిలాల్ నగర్, ఒంగోలు, ప్రకాశం జిల్లా
సెల్ నంబర్ : 9553438897

ఒరిజినల్ ఇంటి డాక్యుమెంట్ పోయినది

ఒంగోలు టౌన్ బిలాల్ నగర్‌లో నివాసముంటుంటున్న **షాహినా బేగ్, భర్త. మున్వర్ బేగ్** అను నేను యావన్మందికి తెలియజేయుట ఏమనగా నా తండ్రి గారైన **(లేటు) ఎండి. జాఫర్ హుస్సేన్‌కు** చెందిన రూరల్ **సర్వేనంబర్ 109** దరిమిలా మున్సిపాలిటీలో చేరిన 3వ వార్డు, 1వ బ్లాక్, టిఎస్ నంబర్ 3, డోర్ నంబర్ 37-2-60 ఇస్లామ్ పేట, ఒంగోలు ఇంటిలో దక్షిణం వైపు మిద్దె నాపేర **31-07-2010 తేదీ** గల రిజిస్టార్ **దస్తావేజు నంబర్ 12281/2010**గా నాపేర రిజిస్టర్ చేసియున్నారు. సదరు ఒరిజినల్ సెటిల్ మెంట్ దస్తావేజు **తేదీ: 01-06-2025**న నా ఇంటి నుండి ఒంగోలు లాయర్ పేటలో మా ప్లీడర్ గారైన కరవది రాఘవరావు గారికి ఇచ్చుటకు ఒక సంచిలో పెట్టుకుని ఆటోలో వెళ్లి ప్లీడర్‌గారి ఇంటి వద్ద చూసుకొనగా నా స్థిరాస్థి సెటిల్‌మెంట్: డీడ్ **31-07-2010 డాక్యుమెంట్ నంబర్ 12281/2010** గల దస్తావేజు ఉంచిన సంచి కనపడలేదు. ప్లీడర్‌గారి ఇంటి వద్ద నుండి బిలాల్ నగర్‌లోని నా ఇంటిలోను, చుట్టుపక్కల విచారించినను కనపడలేదు. కావున నాకు చెందిన స్థిరాస్తి సెటిల్‌మెంట్ ఒరిజినల్ డాక్యుమెంట్ **తేదీ: 31-07-2010 , డిఎ నంబర్ 12281/2010** ఎవరికైన దొరికిన ఎడల ఈ క్రింది అడ్రస్సులోని నా ఇంటికి చేర్చ ప్రార్థన.

షాహినా బేగ్, భర్త మున్వర్ బేగ్,
డోర్ నంబర్: 28-49-88, మసీదు పక్క వీధి,
బిలాల్ నగర్, ఒంగోలు, ప్రకాశం జిల్లా
సెల్ నంబర్ : 9553438897

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

చెట్లు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత, చెట్లు నాటి పర్యావరణాన్ని కాపాడాలని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో వనం - మనం కార్యక్రమంలో ముఖ్య అతిధిగా యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆసుపత్రి ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రస్తుత వాతావరణ పరిస్థితిలో ప్రతి ఒక్కరూ మొక్కలను సంరక్షించే బాధ్యత తీసుకోవాలని, ప్రజలలో అవగాహన పెంచాలని, కూటమి ప్రభుత్వ పిలుపుతో ప్రతి ఒక్కరు కూడా తమ బాధ్యతగా భావించి మొక్కలను నాటాలని, ప్లాస్టిక్ ను తరిమివేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, అటవీ శాఖ సిబ్బంది, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

వివాహ వేడుకలో 'దారపనేని'

విశాలాంధ్ర-పామూరు రూరల్ : మండలంలోని తిరగండ్లదిన్నె గ్రామ వాస్తవ్యులు బొట్ల కోటయ్య (తెల్లయ్య) శ్రీమతి వెంకటనారాయణమ్మ దంపతుల ద్వితీయ కుమారుడు పవన్ కళ్యాణ్ యాదవ్, సీఎస్ పురం మండలం కొవిలంపాడు (మిట్టపాలెం) వాస్తవ్యులు ఎలిక వెంకటనారాయణ, బాలమ్మ దంపతుల కనిష్ట పుత్రిక నాగ పద్మల వివాహ వేడుకలు గురువారం ఉదయం 4 గంటలకు తిరగండ్లదిన్నె గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ మహోత్సవ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని ముత్యాల పందిరిలో వేదమంత్రాల మధ్య కొత్త జీవితంలో అడుగుపెడుతున్న వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీటీసీ బొట్ల నాగార్జున, మాజీ సర్పంచ్ మల్లెబోయిన గురుబ్రహ్మం, గోపి, మల్లె బోయిన బాల బ్రహ్మయ్య, రాజు, శివరామయ్య, బ్రహ్మయ్య, శివశంకర్ ,మేకల బాల గంగయ్య, బొట్ల కోటేశ్వరరావు, నాగేశ్వరరావు, మట్లె రాహుల్ యాదవ్, యరశింగు రాయుడు,నుచ్చుపొద ఫిషర్ మెన్ కమిటీ మాజీ అధ్యక్షులు కౌలూరి ఖాజా రహమతుల్లా, గోసుల సురేంద్రబాబు (చంటి) నిజాముద్దీన్, బొట్ల వారి కుటుంబ సభ్యులు, మల్లె బోయిన వారి కుటుంబ సభ్యులు ఎలికా వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు.

ముగ్గురు విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

విశాలాంధ్ర-కొమరోలు :
ఎస్‌బిఎస్‌ఆర్‌ఎం ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న ముగ్గురు విద్యార్థులు సీఎం ప్రతిభ అవార్డులను కైవసం చేసుకున్నట్లుగా పాఠశాల కరస్పాండెంట్ బందుగుల నారాయణమ్మ తెలిపారు.
పాఠశాలలో 10వ తరగతి విద్యను అభ్యసించి ఉత్తమ మార్కుల సాధించిన ఎస్‌కె తహసీన్ (575) బి వసంత్ కుమార్ (574) కె శరణ్య (570) వీరి ముగ్గురు ప్రతిభా పురస్కారాలకు ఎంపికైనట్లుగా కరెస్పాండెంట్ నారాయణమ్మ తెలిపారు. అలాగే కె శరణ్య అనే విద్యార్థినికి రీవాల్యుయేషన్ లో 5 మార్కులు పెరిగినట్లుగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ సిబ్బంది ఆ విద్యార్థులను అభినందించారు.

శ్రీ మదన వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-పామూరు :
మండల కేంద్రమైన పామూరు పట్టణంలో వెలిచి ఉన్న శ్రీ మదన వేణుగోపాల స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. 13వ తేదీ వరకు కులాలు వారిగా బ్రహ్మోత్సవాలు ఎంతో వైభవముగా ఉభయ దాతలు నిర్వహిస్తారు. శ్రీ మదన వేణుగోపాల స్వామి దేవస్థానము ఎంతో చరిత్ర కలిగి ఉన్నది. ఆలయంలో ఉన్న శిలా శాసనమును బట్టి 470 సంవత్సరముల క్రితం నిర్మించినట్లు తెలుస్తున్నది. శ్రీ మదన వేణుగోపాలస్వామి చతుర్భుజడై, శంఖు చక్రాదారియై ఇరువైపులా శ్రీ రుక్మిణి సత్యభామలను కలిగి సర్వాంగ సుందరముగా భక్తులకు దర్శనమిస్తున్నారు. ఈ ఆలయం ఉత్తర భాగమున శ్రీ భుజంగేశ్వర స్వామి ఆలయము ఉంది. ఇటువంటి ఆలయ ప్రాంగణం శివకేశవ లిరువురి కొలుపునకు నిలయమై ఖాసిల్లుతుం డడం ఒక ప్రత్యేకత. ఈ ఆలయమునకు మరో ప్రత్యేక ఉంది. ఈ పరిసర ప్రాంతాలలో పాము కుట్టిన ఏటువంటి ప్రమాదం జరగదని పురాణ కాలం నుంచి ప్రజల నమ్మకం. శ్రీ మదన వేణుగోపాల స్వామి గాలిగోపురంన గల రెండు అడుగుల పై పాము కాటుకు గురైన వారిని పడుకోబెడితే ప్రమాదం జరగదని భక్తుల నమ్మకం. ఈ గ్రామ నామం మొదట సర్పపురి గాను తరువాత పామూరు గా ప్రసిద్ధి చెందినది. ఎంతో ప్రసిద్ధి చెందిన శ్రీ మదన వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు 17 సంవత్సరాల క్రితం జరిపారు. ప్రస్తుత కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు కార్యనిర్వహణాధికారి గిరిరాజా నరసింహ బాబు, వంశపారంపర్య ప్రధాన అర్చకులు సత్యబాబు స్వామి ల ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవముగా ప్రారంభమయ్యాయి. గురువారం బ్రాహ్మణ ఉభయ దాతల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టు వస్త్రాలను స్వామివారికి సమర్పించారు. నగర సంకీర్తన, వేదమంత్రోచ్ఛరణ, కోలాటంతో శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం నుండి మదన వేణుగోపాలస్వామి దేవస్థానం వరకు నిర్వహించారు. వేద పండితుల చేత వేద సభ నిర్వహించారు. ఆరవ తేదీ కమ్మ సోదరులు ఉభయ దాతలు స్వామివారికి శేష వాహన సేవ గ్రామోత్సవం కలదు. ఏడవ తేదీన సోమిశెట్టి వెంకటనారాయణ ఉభయ దాత. హనుమంతు సేవ గ్రామోత్సవం కలదు. ఎనిమిదవ తేదీన పసుపులేటి బ్రదర్స్ ఉభయ దాతలు పొన్న మన్ను సేవ గ్రామోత్సవం కలదు. 9వ తేదీన బలిజ ఉభయ దాతలు గరుడ సేవ గ్రామోత్సవం కలదు. పదవ తేదీన ఆర్యవైశ్యులు ఉభయ దాతలు గజవాహన సేవ గ్రామోత్సవం కలదు. 11వ తేదీన రెడ్డి, ఆర్య కాపు, వెలమ, యాదవ కులములవారు ఉభయ దాతలు. స్వామివారి రథోత్సవం, వసంతోత్సవం, అన్నదానం కలదు. 12వ తేదీన ముదిరాజులు, వాల్మీకులు, బెస్త కులములవారు ఉభయ దాతలు పారువేట, అలకల దోపు, అశ్వవాహన సేవ గ్రామోత్సవం కలదు. 13వ తేదీన నాయి బ్రాహ్మణుల ఉభయ దాతలు ఏకాంత సేవతో గ్రామోత్సవాలు ముగుస్తాయి.

కాంగ్రెస్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యుడిగా సయ్యద్ జావీద్ అన్వర్

శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, కార్యకర్తలు

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ సభ్యులుగా కాంగ్రెస్ పార్టీ మార్కాపురం నియోజకవర్గం ఇంచార్జ్, ప్రముఖ న్యాయవాది సయ్యద్ జావిద్ అన్వర్ ఎన్నికయ్యారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం నుండి అధికారిక ఉత్తర్వులు వెలుపడ్డాయి. ఈ సందర్భంగా సయ్యద్ జావీద్ అన్వర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవి రావడానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే,సోనియా గాంధి, బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ,ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్, ఏపీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల రెడ్డి ఏఐసీసీ సెక్రటరీ డాక్టర్ సిరివెళ్ల ప్రసాద్, ఏపీ సి సి ప్రధాన కార్యదర్శి ఈదా సుధాకర్ రెడ్డి కీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవి రావడం వల్ల పూర్తి బాధ్యతతో తప్పకుండ పూర్తిస్థాయిలో పని చేసి ఆ పదవికి వన్నె తెస్తానని తెలిపారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు..కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తన కష్టంగా భావించి అండగా ఉంటానని తెలిపారు.

వేసవి విజ్ఞాన ముగింపు శిబిరం

విశాలాంధ్ర-కురిచేడు : స్థానిక గ్రంథాలయం శాఖ నందు గురువారము వేసవి విజ్ఞాన శిబిరము ముగింపు సమావేశమును గ్రంథ పాలకురాలు ఎల్ సుమతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు కొత్త పుస్తకాలు చదివించడం కథలు చెప్పటం, స్పోకెన్ ఇంగ్లీష్ ఇంగ్లీష్ గ్రామర్ నేర్పించడం డ్రాయింగ్ పెయింటింగు పాటలు పాటించటము క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. అందులో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది. గ్రంథాలయాన్ని ఎలా ఉపయోగించుకోవాలి ఎటువంటి పుస్తకాలు ఉన్నాయి అని తెలపడం జరిగిందని తదుపరి వేసవి శిక్షణ తరగతులు నుండే కాకుండా గ్రంథాలయమునకు విద్యార్థులు సెలవు రోజులలో మరియు సాయంత్రం పూట గ్రంథాలయాన్ని ఉపయోగించుకొని మంచి విజ్ఞానాన్ని పెంపొందించాలని పంచాయతీ కార్యదర్శి చాంద్ బీ సూచించారు. డిఓపిఎస్‌కే షరీఫ్ కృష్ణ మహిళా పోలీస్ ప్రమీల గ్రంథపాలకురాలు ఎల్ సుమతి పాల్గొన్నారు.

రాపర్లలో వనమహోత్సవం

విశాలాంధ్ర-నాగులప్పలపాడు : రాష్ట్ర ప్రభుత్వము పిలుపుమేరకు వనమహోత్సవం మండలంలోని రాపర్ల గ్రామంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తేళ్ల మనోజ్ కుమార్ పాల్గొని పంచాయతీ ప్రాంగణంలో మొక్కలు నాటినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవో రవి, టిఎ సురేష్, హౌసింగ్ వర్క ఇన్స్పెక్టర్ లింగాల లాజరు, టిడిపి మండల కోశాధికారి మెట్టు సుబ్బయ్య నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు రమణారెడ్డి, ఉప సర్పంచ్ పూల కొండయ్య, మండే బాబురావు, రాఘవరెడ్డి, మండే రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ రాంబాబు, శెట్టి వీరాంజనేయులు, గన్నవరపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు బెంచ్ ఏర్పాటుతో పాటు రెండవ పార్లమెంట్‌ను ఏర్పాటు చేయాలి

రాయపాటి జగదీష్

విశాలాంధ్ర-ఒంగోలు :
దక్షిణ భారతదేశంలో సుప్రీంకోర్టు బెంచ్‌ను ఏర్పాటు చేయటంతో పాటు రెండవ పార్లమెంట్‌ను ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ విద్యార్థి యువజన జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్ డిమాండ్ చేశారు. ఒంగోలులోని సంతపేటలో గల సంఘ కార్యాలయం నందు జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో రెండవ పార్లమెంటును ఏర్పాటు చేసి శీతాకాల సమావేశాలును జరిపేలా చూడాలని కోరారు. వాటితో పాటుగా ఆర్.బి.ఐ అనుబంధ బ్యాంకులలో సిబిల్ స్కోర్ విధానాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరుతో జాతీయ సహకార బ్యాంక్ ను ప్రవేశ పెట్టాలని కోరారు, భారతదేశానికి రాజధానిగా ఉన్న ఢిల్లీ తో పాటు దేశ రెండవ రాజధానిగా అమరావతిని కేంద్రం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన జాగృతి రాష్ట్ర అధ్యక్షులు రెబ్బవరపు ప్రేమ్ కుమార్, జాగృతి ఉపాధ్యక్షులు బత్తుల సుబ్బయ్య, అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్ విద్యార్థి యువజన జేఏసీ నాయకులు కొమ్ము రాజీవ్, సూర్య సాగర్, కృష్ణ, బెంజిమెన్, ఈస్టర్ తోపాటు విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరాలు

విశాలాంధ్ర-సంతమాగులూరు : గత 33 రోజులుగా మండల కేంద్రం సంతమాగులూరు శేషాద్రి గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరాలు గురువారం ముగిశాయి. ఈ కార్యక్రమానికి అతిథులుగా గ్రామ సర్పంచి పుచ్చకాయల నాగేశ్వరరావు, కార్తికేయ విద్యాసంస్థలు అధినేత శివారెడ్డి హాజరయ్యారు. తొలుత ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని లైబ్రరీ ఆవరణలో మొక్కలు నాటారు. శిక్షణ శిబిరం నిర్వహణపై వక్తలు ప్రసంగించారు. జ్ఞాన సంపదకు గ్రంథాలయాలు దిక్సూచి అని పేర్కొన్నారు. అలాగే పుస్తక పఠనంతో పిల్లలు తమ మేధోశక్తికి పదును పెట్టినట్లు అన్నారు. మరో వారంలో స్కూళ్లు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో కొందరు చిన్నా రులైనా లైబ్రరీల సేవలను సద్వినియోగం చేసుకున్నందుకు లైబ్రరియన్ ఆనందం వ్యక్తం చేశారు. వ్యాసరచన, క్విజ్, చిత్రలేఖనం, యోగా పోటీల్లోని విజేతలకు బహుమతులను సర్పంచ్ నాగేశ్వరరావు, శివారెడ్డి ప్రదానం చేశారు.

విద్యార్థులకు ప్రతిభా అవార్డులు

విశాలాంధ్ర - మార్టూరు : మండల కేంద్రంలోని రాయల్ జూనియర్ కాలేజీలో సీనియర్ ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన ఇరువురు విద్యార్థులు ప్రతిభా అవార్డులు దక్కించుకున్నారు. ఎంపీసీ విభాగంలో ఓబుల శెట్టి దిలీప్‌కు బాపట్ల జిల్లా స్థాయిలో 989 మార్కులు రాగా ప్రతిభ అవార్డుకు ఎంపికగా, సీఈసీ విభాగంలో బద్దేటి అనూహ్యకు 964 మార్కులు వచ్చి ప్రతిభ అవార్డుకు ఎంపికైనట్లు కళాశాల డైరెక్టర్ వీరగంధం శ్రీనివాస్ తెలి పారు. ఇరువురి విద్యార్థులను కళాశాల అధ్యాపక అధ్యాపకే తరఫున అభినందించారు. వీరికి ప్రభుత్వం నుంచి రూ.20వేలు నగదు బహుమతి, ప్రశంసా పత్రం, మెడల్ ఇస్తారని తెలిపారు.

ఖరీఫ్ సాగుకు సమాయత్తం

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ఖరీఫ్ సాగుకు రైతులు పొలాలను సమాయత్తం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి టి.బాలాజీ గంగాధర్ అన్నారు. సాగుకు సమా యత్తంపై అవగాహన సదస్సులను మండల పరిధిలోని అన్ని గ్రామా లలో నిర్వహిస్తున్నామన్నారు.కౌలు రైతు కార్డులు పొందటం,పచ్చిరొట్ట ఎరువులు, ప్రయోజనాలు, పీఎండిఎస్ కిట్లు రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. వీటిని వరి పంటకు ముందు పొలాల్లో చల్లుకొని 30 రోజుల తర్వాత నీరు పెట్టి కలియదున్నడం ద్వారా ఎరువుల ఖర్చులు తగ్గించుకొని నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చున్నారు.అదేవిధంగా మండల వ్యాప్తంగా 1025 మట్టి నమూనాలను సేకరించి ప్రయోగశాలకు పంపడం జరిగిందని తెలియజేశారు. కావున రైతులందరూ వేసవిలో దుక్కులు చేసుకొని ఖరీఫ్ సాగుకు సన్నద్ధం కావాలని ఆయన తెలిపారు.అలాగే వరి విత్తనాలు బిపిటి 52 04 రకము 200 క్వింటాళ్లు ఒక పది రోజులలో ప్రతి రైతుసేవా కేంద్రంలో 51 శాతం సబ్సిడీపై అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. ఎరువులు కూడా ఈనెలాఖరలోపు రైతుసేవా కేంద్రాలకు చేరుకుంటాయని రైతులు వినియోగించుకోవాలని ఆయన తెలియజేశారు.

గుడారు అంకమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర - చెరుకుపల్లి : గుళ్ళపల్లి గ్రామంలోని బొర్రు వారి ఇలవేల్పు గుడారు అంకమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.వివిధ గ్రామాలలో ఉన్న బోర్రు వారు గురువారం ఉదయం గ్రామానికి చేరుకున్నారు.అమ్మవారి విగ్రహ ప్రతిష్టానంతరం పసుపు కుంకుమల సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. ఆదివారం వరకు నిర్వహించే కార్యక్రమాలతో ప్రతిష్ట కార్యక్రమం పూర్తవుతుందని అప్పటివరకు బొర్రువారు ఇక్కడే ఉండి ప్రతిష్టా కార్యక్రమంతో పాటు జరిగే వివిధ కార్యక్రమాల్లో పాల్గొవాలని సంఘ పెద్దలు తెలిపారు.అద్దంకివారిపాలెం గ్రామానికి చెందిన బోర్రు వారి ఆడపడుచు మోర్ల వేజెండ్లమ్మ,బోర్రు విజయ లక్ష్మి తదితరులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

ప్లాస్టిక్‌ను నిర్మూలిద్దాం

విశాలాంధ్ర-సంతమాగు లూరు : ప్లాస్టిక్ వస్తువుల వాడకంతో నష్టాలే ఎక్కువ అని సంతమాగులూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీ పీవో డి.సుధ అన్నారు. గురువారం సంతమాగులూరు చర్చిసెంటర్‌లో ప్లాస్టిక్ వాడకం నిర్మూలనపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాలు భూమిలో కలవడానికి కొన్ని వందల సంవత్సరాలు పడుతుందని, వాటిని వినియోగించడం తగ్గించాలని లేకపోతే పర్యవరణ సమతుల్యత దెబ్బ తింటుందని చెప్పారు. అలాగే ప్రజలు, జీవరాశుల మనుగడ పెనుప్రమాదంలో పడుతుందని పేర్కొన్నారు.మీ పిల్లలకు తినుబండా రాలు, భోజనం వంటివి ప్లాస్టిక్ బాక్సుల్లో పంపవద్దని,వాటిని వినియోగించడం మంచిది కాదన్నారు. అలాగే వాటర్ బాటిల్స్ కూడా స్టీల్ బాటిల్స్ వాడటం శ్రేయస్కరమన్నారు. పెద్దవారు టీ,కాఫీలు తాగేటప్పుడు స్టీల్ లేదా మట్టి గ్లాసులు, కప్పులు వాడటం ఉత్తమని తెలియజేశారు. ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసుల్లో వేడివేడి పదార్థాలు తినడం, తాగడం వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. సూపర్‌వైజర్ సుష్మారాణి, అంగన్వాడీ టీచర్లు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

పీఎం సూర్యఘర్ బిజిలి యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - అద్దంకి : పీఎం సూర్యఘర్ బిజిలి యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకో వాలని మున్సిపల్ కమిషనర్ రవీంద్ర అన్నారు. గురువారం అద్దంకి మున్సిపల్ కార్యాల యంలో పట్టణ ప్రముఖులకు, మెప్మా ఆర్పిలకు పీఎం సూర్యఘర్ పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గృహ వినియోగదారులకు రాయితీపై సోలార్ ప్యానల్స్ అందిస్తున్నట్లు తెలిపారు. కిలో వాట్స్ వారీగా రాయితీ వివరాలను తెలిపారు. సూర్యఘర్ పథకం ద్వారా గృహ వినియోగదారులు విద్యుత్ బిల్లులు తగ్గించుకోవచ్చున్నారు. కరెంట్ బిల్లులు ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ పాస్బుక్ సర్వీస్ మీటర్‌తో దరఖాస్తులు చేసుకోవాలని కమిషనర్ సూచించారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

విశాలాంధ్ర-పర్చూరు : పర్యావరణం పరి రక్షణకు మొక్కలు నాటాలని తాహశీల్దార్ బ్రహ్మయ్య తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక తాహసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలోని స్థలంలో మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ వాతావరణ సమతుల్యతకు ప్రతి ఒక్కరూ సామా జిక బాధ్యతగా మొక్కలు పెంచాలని తెలిపారు. మొక్కలు నాటి వారి పరిరక్షణ కూడా చూడాలన్నారు. కార్యక్రమంలో వీఆర్వోలు యార్లగడ్డ శ్రీనివాసరావు, గోవిందరెడ్డి, డిటి సుధారాణి, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

60 మందికి గుండె వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-యద్దనపూడి : పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆధ్వర్యంలో మండలంలోని వింజనంపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన గుండె వైద్య శిబిరంలో 60 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు.విజయవాడ హెల్ప్ హాస్పటల్ వైద్యులు పరీక్షలు నిర్వహించారు. వీరిలో 13 మందికి విజయవాడ హెల్ప్ హాస్పటల్‌కి రిఫర్ చేశారు. ఆయాసం, గుండె దడ, గుండె నొప్పి గుండె బరువుగా, ఉండడం,తల తిరగటం ఎడమ చేయి లాగటం,ఎక్కువ కాలంగా బీపీ షుగర్‌లో ఉన్న వారికి, గుండె స్కానింగ్ ఈసీజీ ఎకో స్కానింగ్, వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. కొంతమందికి ఉచితంగా మందులను అందజేశారు. కార్యక్రమంలో వజ్జా సుబ్బరామయ్య,సాధినేని రంగారావు, సాదినేని సుధీర్ బాబు, శేషయ్య, బాలకృష్ణ, నాగరాజు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

చెరువు కట్టపై చిల్ల చెట్లు తొలగింపు

విశాలాంధ్ర-యద్దనపూడి : మండలంలోని ఇంజనంపాడు గ్రామంలో చెరువు కట్టపై దట్టంగా ఉన్న చిల్లచెట్లను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, ఆదేశా లతో ఉపాధి కూలీల సహాయంతో తొలగిస్తున్నారు.కొద్ది రోజుల క్రితం ఆ గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే, గ్రామంలోని తాగునీటి చెరువు కట్టపై దట్టంగా చిల్లచెట్లు అల్లుకు పోయి ఉండటంతో గమనించిన ఎమ్మెల్యే గ్రామ నాయ కులతో చెరువు కట్టపై శుభ్రం చేయించాలని తెలిపారు. గ్రామ ఉప సర్పంచ్ సాధినేని రంగారావు కలుగజేసుకుని చెరువుపై చిల్లచెట్లను శుభ్రం చేయించారు.

ప్రపంచ పర్యావరణ దినోత్సవం

విశాలాంధ్ర - అద్దంకి : పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రవీంద్ర అన్నారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవ సంద ర్భంగా గురువారం పట్ట ణంలోని రెండవ వార్డులో అర్బన్ హెల్త్ సెంటర్ వద్ద వన మహోత్సవ కార్య క్రమం నిర్వహించారు. హెల్త్ సెంటర్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనం తరం మున్సిపల్ కార్యాల యంలో పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటునంది స్తామని, ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించి గుడ్డ సంచులను వాడతామని నీటిని వృధా చేయమని సచివాలయ ఉద్యోగులు మెప్మా సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. డ్వాక్రా మహిళలకు పలు రకాల మొక్కలను కమిషనర్ పంపిణీ చేశారు. మెప్మా అధికారిని శ్రీలత,సచివాలయాల శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

సాగుకు సమాయత్తం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ఖరీఫ్ సాగుకు సమాయత్తం కార్యక్రమం మండలంలోని చీరాల నగర్,కొత్తపాలెం గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి ఐ.సుమతి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాగు నీరు విడుదల అవుతున్నందున వరి పైరు సాగు చేసే రైతులు పొలాలు దున్ని ముందస్తు ప్రణాళిక తయారుచేసుకోవాలన్నారు .ప్రభుత్వం రాయితీపై అందించే పచ్చిరొట్ట,జీలుగ విత్తనాలు భూమిలో కలియ దున్నటం,20 రకాల విత్తనాల పీఎండీస్ కిట్‌లను వాడటం ద్వారా భూసారం పెరుగుతుందన్నారు.రైతు సేవా కేంద్రాలను సంప్రదించి కౌలు రైతు కార్డులు పొందాలన్నారు.రైతులు మన ప్రాంతాలకు అనువైన వరి రకాలను వాడాలన్నారు.దోమ,తెగుళ్లను తట్టుకొనగలిగే రకాలకు ఎంపిక చేసుకోవడం ద్వారా ప్రకృతి విపత్తుల బారి నుండి పంట నష్ట పోకుండా ఉంటుందని తెలిపారు.ఆధునిక సాంకేతిక వ్యవసాయ పద్ధతులు పాటించి నాణ్యమైన అధిక దిగుబడులు సాధించవచ్చున్నారు.రైతులు విత్తనాలను లైసెన్స్ కలిగిన డీలర్‌ల వద్ద నుండి మాత్రమే కొనాలని సదరు డీలరు నుండి బిల్లు రశీదు తీసుకో వాలని సూచించారు.విత్తనాలు కొన్న తరువాత మొలక శాతం పరీక్షించు కోవాలని 100 విత్తనాలకు కనీస వరి విత్తనాల మొలకశాతం 80శాతంగా ఉండాలన్నారు.రైతులు భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా ఎరువులు వాడి పెట్టుబడిని తగ్గించుకొని, అధిక దిగుబడి పొందాలని సూచిం చారు. కార్యక్రమంలో వీఏఏలు లావణ్య, బత్షేబా, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి గొట్టిపాటి

విశాలాంధ్ర - కొరిశపాడు : మండలం లోని రావినూతల గ్రామ వాస్తవ్యులు చాట్ల శేఖర్ ఎసుమ్మల తృతీయ కుమారుడు డాక్టర్ చాట్ల భార్గవ్, రాణీల వివాహ సందర్భంగా మేదరమెట్లలోని ఒంగోలు రోడ్‌లో గల ఎస్‌వి ఫంక్షన్ హాల్‌లో వివాహ కార్యక్రమానికి విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడుదాం

– రేపల్లె రెవిన్యూ డివిజనల్ అధికారి రామలక్ష్మి

విశాలాంధ్ర - రేపల్లె : పర్యావరణ దినోత్సవ సందర్భంగా పట్టణంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన హరిత ఆంధ్రప్రదేశ్, స్వచ్ఛ స్వర్ణ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి ఎల్ రామలక్ష్మి మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని ఆమె కోరారు. ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటాలని సూచించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధించి, నార సంచులను ఉపయోగించి పర్యావరణాన్ని ప్రతి ఒక్కరు పరిరక్షించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, చైర్పర్సన్ కట్టమంగ, వైస్ చైర్మన్ విశ్వనాథ్ గుప్త, శానిటరీ ఇన్స్పెక్టర్ రామచంద్రరావు, సచివాలయ ఉద్యోగులు పవన్ కుమార్, సురేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ అవార్డులకు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర - సంతమాగులూరు : ఈ ఏడాది పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ అవార్డులు ప్రకటించింది. అందులో భాగంగా సంతమాగులూరు మండలం లో ఆరుగురు విద్యార్థులు అవార్డులకు ఎంపికైనట్లు ఎంఈవో వేమవరపు కోటేశ్వ రరావు గురువారం ప్రకటనలో తెలిపారు. వారి వివరాలు ఇలా ఉన్నాయి. కంచుపర్తి సిరి అమూల్య,శీలం హైమావతి ఇద్దరికీ 586 మార్కులు, బాలాజీ హైస్కూల్, సంతమాగులూరు షేక్.జాన్ నసీన్ 584, బాలాజీ హైస్కూల్, అడివి కుసుమాంజలి 584, మన బాలభారతి ఇంగ్లీషు మీడియం స్కూల్,కొర్రపాటి విద్యారాణి 579 మార్కులు, జడ్పీహెచ్ఎస్, చవిటిపాలెం,మొగిలి అభిరామ్ 577, మన బాలభారతి ఇంగ్లీషు మీడియం స్కూల్ విద్యార్థులు సాధించిన ఉత్తమఫలితాలకు అవార్డులు వరించాయి. ఎంఈవో, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

ఆర్భాటాలు ఆపి పాలనపై దృష్టి పెట్టండి

– మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అభి వృద్ధిపై దృష్టి పెట్టకుండా కాల యాపన చేస్తున్నారని మాజీ శాసన సభ్యులు,రాష్ట్ర శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి అన్నారు.పట్టణంలోని కోన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి అయినా అభివృద్ధి శూన్యం అన్నారు.జిల్లా ప్రధాన కేంద్రంగా ఉన్న మెడికల్ కాలేజ్ నిర్మాణాలపై నేటి వరకు స్పష్టత లేదని స్థానిక ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ దృష్టి పెట్టాలని అవసరమైతే ముఖ్యమంత్రి వద్దకు కూటమి,వివిధ పార్టీ నాయకులను తీసుకుని వెళ్లి అడగాలన్నారు.విద్యను వైద్యాన్ని వ్యాపారంగా మార్చే చంద్రబాబు అంత తెలివి తేటలు మా జగన్మోహన్‌రెడ్డి వద్దనే వున్నారు. తెనాలిలో దళిత యువకులను పోలీసులు అలా కొట్టడం దారుణం అన్నారు. చట్టాన్ని వీరే చేతుల్లో తీసుకొని ఎవరిని భయపెట్టాలని చూస్తున్నారన్నారు.రెడ్ బుక్ రాజ్యాంగంలో మా పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి తెనాలి వెళ్తే విమర్శించే వారు ఒంగోలులో నేర చరిత్ర ఉన్న టిడిపి నాయకుడు చనిపోతే ముఖ్యమంత్రి హోదాలో ఉన్న చంద్రబాబు వెళ్లి పరామర్శించడం తప్పు కాదా అని ప్రశ్నించారు.చనిపోయిన టిడిపి నేత మీద క్లీన్‌చీట్ ఉందా నేర చరిత్ర లేదా అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో 64 లక్షల పెన్షన్లు ఇస్తే ఈనెల కూటమి ప్రభుత్వం 61 లక్షల పెన్షన్ల మాత్రమే ఇచ్చిందన్నారు.స్థానిక శాసనసభ్యుడు ఒక రోడ్డు వేసి ఆర్భాటాలు బడాయి తప్ప మరొకటి లేదన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు చేజర్ల నారాయణ రెడ్డి, నక్కా వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి లేనిదే జీవుల మనుగడ లేదు

విశాలాంధ్ర-చీరాల రూరల్ : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా చీరాల ఎన్ఆర్అండ్ పీఎం బాయ్స్ హైస్కూల్‌లో టీడీపీ యువ నాయకులు గౌరీ అమర్నాథ్ మానవహారం, ప్రతిజ్ఞ, మొక్కలు నాటడం, మొక్కలు పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ జీవనానికి,సకల ప్రాణుల మనుగడకు ప్రకృతి ఎంతో ఆవశ్యకమైనదన్నారు.ప్రకృతి లేనిదే జీవుల మనుగడ లేదన్నారు. ప్రకృతికి జీవుల మనుగడకు ఆత్మీయ అవినాభావ సంబంధం ఉందని పీల్చే గాలి నుండి తాగే ప్రతి నీటి చుక్క వరకు ప్రతిదీ ప్రకృతి నుండి లభించిందేనన్నారు. జీవ వైవిధ్యం దెబ్బతింటే మొత్తం సృష్టికి ప్రమాదం ఏర్పడుతుందని,మనిషి అత్యాశకు స్వార్థం తోడై ప్రకృతిలోని సమతుల్యతను దెబ్బతీస్తున్నాడన్నారు. కర్బన ఉద్గారాల వినియోగం పెరుగుతున్నదని, అడవుల ధ్వంసం చెట్లను నరికివేయడం ఎక్కువగా జరుగుతున్నదని ఇందువలన ప్రకృతిలో తగినంత మోతాదులో ఆక్సిజన్ లభించడం లేదని అన్నారు. ఆ ప్రభావం పంటల మీద కూడా పడుతున్నదని, పర్యావరణ ఆవశ్యకతను గుర్తించి ప్రతి ఒక్కరూ పది మొక్కలకు తగ్గకుండా పెంచడం అలవాటు చేసుకోవాలని, ఇంటి చుట్టూ వనం ఊరంతా ఉద్యానవనంలా తయారు చేసుకొని తిరిగి మనం ప్రకృతితో స్నేహం చేయాలని కోరారు.ప్రకృతిని ప్రేమించడం ప్రతి ఒక్కరూ కర్తవ్యంగా భావించి పర్యావరణాన్ని పరిరక్షిస్తే ప్రకృతి మనల్ని,జీవుల మనుగడను కాపాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ అబ్దుల్ రషీద్,అధికారులు, మున్సిపల్ సిబ్బంది, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఏల్చూరులో జనరల్ బాడీ సమావేశం

విశాలాంధ్ర-సంతమాగులూరు: ఏల్చూరు పంచాయతీ కార్యాలయంలో జనరల్ బాడీ సమావేశాన్ని సర్పంచ్ మంద సూరిబాబు అధ్యక్షతన గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి పూర్ణచందు మాట్లా డుతూ గ్రామంలో తలపెట్టిన అభివృద్ధి పనులు, కార్యక్రమాలు గురించి వివరించారు. అలాగే సీజనల్ వ్యాధులు దరిచేర కుండా, వీధుల్లో, ప్రజల ఇంటి ఆవా సాల్లో పారిశుద్ధ్యం మెరుగు కోసం చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెత్తాచెదారాన్ని డంపింగ్ యార్డుకు తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు బండికల్లు ఆదినా రాయణ, షేక్.కాశింబి, షేక్.బాబు, కుంచార వీర్ల అంకమ్మ, చెన్నబోయిన నాగమ్మ, షేక్.షరీఫా, ఉప్పుటూరి నాగేశ్వరరావు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై ముప్పవరం వద్ద రోడ్డు ప్రమాదం

విశాలాంధ్ర-జె.పంగులూరు : జాతీయ రహదారి 16పై ముప్పవరం గ్రామం దగ్గరలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. మార్టూరు మండలం మార్టూరు గ్రామానికి చెందిన 55 సంవత్సరాల వయసుగల వసంత కృష్ణ తండ్రి శంకరరావు అనే వ్యక్తి ఏపి బి 10192 హీరో హోండా సిబిజెడ్ బైక్‌పై మార్టూరు నుండి అద్దంకి వస్తుండగా జె.పంగు లూరు మండలం ముప్పవరం గ్రామం వద్ద జాతీయ రహదారి 16పై గుర్తు తెలియని వాహనం వెనుకనుండి తగలగా కృష్ణ బైక్‌పై నుండి రోడ్డుపై పడగా ఎడమ కాలు యాంకిల్ పైభాగాన ఏముకు విరగగా 108 వాహనంకు అక్కడివారు ఫోన్ చేయగా 108 సిబ్బంది ప్రథమ చికిత్స చేసి మెరుగైన చికిత్స కోసం ఒంగోలులోని వెంకటరమణ వైద్యాశాలకు తరలించి చికిత్స చేస్తు న్నారు. ఎస్సై వినోద్‌కు 108 సిబ్బంది సమాచారాన్ని అందిచామని చెప్పారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - చీరాల : దండుబాట సబ్ స్టేషన్‌లోని విఠల్ నగర్ ఫీడర్‌లో మరమ్మత్తులు జరుగుతున్న కారణంగా నేడు మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఆరు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని డిప్యూటీ ఈఈ బి.హరిప్రసాదరావు తెలిపారు. ఆ ఫీడర్ పరిధిలో ఉన్నటువంటి విఠల్ నగర్,హరిప్రసాద్ నగర్, విజిలీపేట,బాలసాయి నగర్, వైకుంఠపురం, రైల్వే ట్రాక్ అవతల ఉన్న స్వర్ణ రోడ్ ఫైర్ ఆఫీసు రోడ్డులలో విద్యుత్తు సరఫరాకు అంతరాయము కలుగుతుందని ప్రజలు సహకరించవలసిందిగా కోరారు.

- అక్కాయపాలెం ఫీడర్ పరిధిలో : వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెం సబ్ స్టేషన్‌లోని అక్కాయ పాలెం ఫీడర్‌లో మరమ్మత్తులు చేయడం జరుగుతున్నందున ఉదయం ఏడు గంటల నుండి మధ్యాహ్నం పన్నెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏఈ భాస్కరరావు తెలిపారు.ఆ ఫీడర్ పరిధిలో ఉన్న అక్కాయపాలెం,లక్ష్మీపురం గ్రామాల ప్రజలు సహకరించాలని కోరారు.

ముస్లింలు హిందువులు శాంతి సమాధానాలతో మెలగాలి

డీఎస్పీ శ్రీనివాసరావు

విశాలాంధ్ర-రేపల్లె :ముస్లింలు, హిందువులు శాంతి సమాధానాలతో వెలగుతూ అన్ని మతాలను గౌరవించుకుంటూ ఆయా కుటుంబాలు సంతోషంగా జీవించటానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రేపల్లె డిఎస్పి ఆవుల శ్రీనివాస రావు అన్నారు.గురువారం మధ్యాహ్నం రేపల్లె మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కే.సాంబశివరావు అధ్యక్షతన పీస్ కమిటీ బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని సమావేశం నిర్వహించారు. డిఎస్పి మాట్లాడుతూ ఈద్గాల వద్ద,మసీదుల వద్ద ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. రేపల్లె సిఐ మల్లికార్జున్ రావు,రేపల్లె సానిటరీ ఇన్స్పెక్టర్ రామచంద్రరావు, మసీదు పెద్దలు, ముస్లిం సోదరులు, బిజెపి నాయకులు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌తో పర్యావరణానికి పొంచి ఉన్న పెనుముప్పు

విశాలాంధ్ర - రేపల్లె : నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ గుంటూరు వారి ఆదేశాల మేరకు అహమదీయ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వ ర్యంలో పలుచోట్ల మొక్కలు నాటారు.అనంతరం సెక్రటరీ సయ్యద్ తాహెర్ అహ్మద్ మాట్లాడుతూ ప్రస్తుతం జీవరాశి ఎదుర్కొంటున్న అతి పెద్ద సమస్య పర్యావరణ కాలుష్యం,ప్రజలకు పర్యావరణం పట్ల అవగాహన పెంచాలని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 1972లో జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవంగా ప్రకటించిందన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సమైక్య ప్రధాన కార్యదర్శి రేపల్లె మండలం పారా లీగల్ వాలంటీర్ రాచాబత్తుని శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్లాస్టిక్ కాలుష్యం ఒక ప్రపంచ సమస్య,ప్రతి సంవత్సరం 19-23 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు జల పర్యావరణ వ్యవస్థల్లోకి లీక్ అవుతూ సరస్సులు,నదులు సముద్రాలను కలుషితం చేస్తున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎస్.ఐ.పి ఎల్ విలు సిహెచ్ నాగమల్లేశ్వరరావు,ఆలా మోషే, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ సమైక్ కార్యవర్గ సభ్యులు ఆర్వి కాశేశ్వరరావు, రేపల్లె ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వాగోలు బాబురావు,సాజిద్ భాష, రవిబాబు, షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

పుడమి తల్లిని కాపాడుకుందాం

విశాలాంధ్ర - చీరాల : చీరాల ఎన్ఆర్అండ్ పీఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగామైదానంలో మొక్కలు నాటారు.మునిసిపల్ కమీషనర్ సయ్యద్ అబ్దుల్ రషీద్ మొక్కలు పెంచే భాధ్యత వాకర్స్‌కి అప్పగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరం మొక్కలను నాటి భూతాపాన్ని తగ్గించుకొని, పుడమి తల్లిని కాపాడుకుందాం అన్నారు. శ్రీకృష్ణ గోశాల వారికి గోవుల పోషణ నిమిత్తం రూ.3వేలు అందించారు. పోలుదాసు రామకృష్ణ, చారగుళ్ళ గురుప్రసాద్, వీరాంజనేయులు, శివాంజనేయ ప్రసాద్, రాధాకృష్ణ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు

– ఎస్పీ ఏ.ఆర్ దామోదర్



విశాలాంధ్ర-ఒంగోలు : ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై గట్టి చర్యలు తీసుకుంటున్నారు. అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో బ్రీతింగ్ ఎనలైజర్‌తో పరీక్షలు చేసి డ్రంకన్ డ్రైవింగ్ కేసులు నమోదు చేసినారు. డ్రంకన్ డ్రైవింగ్ టెస్ట్‌లలో పట్టుబడిన వారిని గిద్దలూరు కోర్ట్ వారి ముందు హాజరు పరచగా, వారికి గౌరవ న్యాయస్థానం వారు జైలు శిక్ష మరియు జరిమానా విధించారు. గిద్దలూరు టౌన్ పోలీస్ పరిధిలో గిద్దలూరు సీఐ సురేష్, సిబ్బంది కలసి డ్రంకన్ డ్రైవింగ్ తనిఖీలు చేస్తుండగా పలువురిని పట్టుకోవటం జరిగింది. డ్రంకన్ డ్రైవింగ్ తనిఖీల్లో పట్టుబడ్డ ఐదుగురిని గౌరవ గిద్దలూరు అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ కోర్టు వారి ముందు హాజరు పరచగా, గురువారం జడ్జి కె. భరత్ చంద్ర ఒక్కరికి మూడు రోజులు మరియు మరొకరికి ఐదు రోజులు జైలు శిక్ష, ఇద్దరికీ రూ.10వేలు జరిమాన, ఒకరికి రూ.10వేలు జరిమాన, ఆరునెలల వరకు ఎలాంటి వాహనాలు పడకుండా లైసెన్సును డిస్ క్వాలిఫై చేస్తూ జడ్జి తీర్పు విధించారు. మద్యం మత్తులో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురైతే తీవ్రముగా గాయపడటం, ప్రాణాలు కోల్పోవడం లాంటివి జరిగి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటాయని, మీ మీద ఆధారపడే కుటుంబ సభ్యులు రోడ్డున పడే పరిస్థితి వస్తుందన్నారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్స్ రూల్స్ పాటించాలని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాలు నడపరాదని, అతివేగం, ట్రిపుల్ రైడింగ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని జిల్లా ఎస్పీ అన్నారు.

ప్రపంచ పర్యావరణ దినోత్సవం

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని కొర్రప్రోలు గ్రామం నందలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు కొర్రపోలు అటవీ శాఖ అధికారి ఏ ప్రసన్న జ్యోతి తన సిబ్బందితో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసన్న జ్యోతి మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించవలసిన బాధ్యత మనందరిపై ఉన్నదని, ప్రతి ఒక్కరూ కూడా బాధ్యతతో వీలైనన్ని మొక్కలు నాటటమే కాకుండా,వాటిని సంరక్షించాలని తెలియజేశారు. 2047 వ సంవత్సరం నాటికి రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిన గ్రీనరీ కవరేజ్ ను 29 శాతం నుండి 50 శాతానికి పెంచే లక్ష్యంగా అందరూ భాగస్వామ్యం కావాలని,కోరడంతో పాటు ప్లాస్టిక్ కాలుష్యాని పూర్తిగా నిర్మూలించి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. కొర్రపోలు వైద్యాధికారి శంకర్ రెడ్డి - మొహిద్దిన్ - శ్రీనివాసులు -డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ , భూమిని చిన్న వెంకటమ్మ -సర్పంచ్ ,మంతన్న- ఐటిడిఏ కోఆర్డినేటర్, అటవీ మరియు మెడికల్ సిబ్బంది తోపాటు స్థానిక కొర్రప్రోలు , పెద్దమంతనాల గూడెం వాసులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే ఉగ్ర

విశాలాంధ్ర-కనిగిరి: మండల పరిధిలోని చల్ల గిరిగల్ల గ్రామం లోని పరిమి వారి వివాహ వేడుకల్లో గురువారం కనిగిరి నియోజకవర్గ శాసన సభ్యులు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, ఒంగోలు డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

చెరువు కట్టపై ఆక్రమణలను తొలగించాలి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : కాటివీరన్న చెరువు కట్టపైవున్న దిబ్బలు, ఐంకులు తొలగించాలని టీడీపీ పట్టణ అధ్యక్షులు మెడి కొండ అనిల్ కుమార్, ఎంపిటిసి నెంబర్ సచివాలయం -1 మెడికొండ.రాధాకృష్ణ ఈవోఆర్డీ వై.శ్రీనివాసులు కు విజ్ఞప్తి చేశారు. ఈ కట్టపై దిబ్బలు ఉండడం, మల, మూత్ర విసర్జన వల్ల ఈ కట్టపై నడవాలంటే గ్రామస్థులకు,వాహన చోదకులకు తీవ్ర ఇబ్బందిగా మారిందని వారన్నారు. ఈ రోడ్డు పై రాత్రింబవళ్లు నడుచు కుంటూ వెళ్తుంటారు. వెంటనే చెరువు కట్టపై ఉన్న దిబ్బలు,ఐంకులు తొలగించాలని కోరుతూ ఈవోఆర్డీ వై.శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు.

వివాహ వేడుకల్లో టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని బూడిద పాలెం మాజీ సర్పంచ్ బాలకోటి రెడ్డి కుమారుని వివాహ వేడుకలకు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకటసుబ్బారెడ్డి తెలుగుదేశం రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్, అక్కి శ్రీనివాస్ రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

బక్రీద్‌ను శాంతియుతంగా జరుపుకోవాలి!

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకో వాలని ఎస్సై రజియా సుల్తానా సూచించారు. జిల్లా ఎస్పీ ఏఆర్.దామోదర్ ఆదేశాల మేరకు గురువారం నాగులుప్పల పాడు మండల పరిధిలోని ఆయా గ్రామాల ముస్లిం మతపెద్దలతో స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై రజియా సుల్తానా సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఈ నెల 7వ తేదీన జరుపుకోనున్న బక్రీద్ పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆమె సూచించారు. మసీదు, ప్రతి ఈద్గా ప్రాంతాల్లో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పాలని మతపెద్దలను ఎస్సై కోరారు. ఎలాంటి గొడవలు మరియు అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పోలీస్ వారు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్సై తెలిపారు. గ్రామ స్థాయిలో ఏమైనా సమస్యలుంటే పోలీస్ వారి దృష్టికి తీసుకురావాలని ఎస్సై కోరారు. ముఖ్యంగా మండలంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ ను అమలు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ప్రజల శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఎస్సై రజియా సుల్తానా హెచ్చరించారు. బక్రీద్ పండుగ ఏమైనా సందేహాలు ఉన్నా, ఎలాంటి సమాచారం అయినా 100 కు కాల్ చేసి నివృత్తి చేసుకోవాలని సూచించారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.

మొక్కలు నాటిద్దాం పర్యావరణ రక్షిద్దాం

విశాలాంధ్ర-పొన్నలూరు : స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో గురువారం డిప్యూటీ ఎంపీడీవో నాగేశ్వరరావు అధ్యక్షతన ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించారు. దీనిలో భాగంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటుదాం పర్యావరణ రక్షిద్దాం, మొక్కలు నాటి కాలుష్యాన్ని నివారించవచ్చుని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటితే అవి మనకు కాలుష్యాన్నివారించి భూమిని కాపాడుకోవచ్చు అని, మొక్కల నాటి పర్యావరణంలోని లోపంనకు గురికాకుండా రక్షించుకుందామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సుధాకర్, మాజీ సర్పంచ్ పల్లపోతు ప్రసాద్,టిడిపి నాయకులు మండవ మురళీమోహన్, పల్లపోతు రమేష్ బాబు, దాసరి కృష్ణారావు, మన్నెం రమణయ్య, పల్లపోతు వెంకట్రావు , బాలకృష్ణారెడ్డి, రమణయ్య, పల్లపోతు సురేంద్ర, టి ఏ అనిల్, కొండయ్య, తాటి యల్లమంద, ఫీల్డ్ అసిస్టెంట్ ఆదాము తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షిద్దాం

విశాలాంధ్ర-దొనకొండ: మొక్కలు నాటి సంరక్షిస్తేనే పర్యావరణాన్ని కాపాడు కోగలమని మేజర్ పంచాయతీ సర్పంచ్ కొంగలేటి గ్రేస్ దేవానంద్ తెలిపారు. స్థానిక బేతేలుపురం అంగన్‌వాడీ కేంద్రం లో నిర్వహించిన ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పర్యావర ణాన్ని కాపాడేందుకు ప్లాస్టిక్ వాడకం తగ్గించి, విరివిగా మొక్కలు నాటాల న్నారు. ముందుగా ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దా మంటూ నినాదాలతో ర్యాలీ చేపట్టి, కేజీబీవీలో మొక్కలు నాటారు. అనంతరం వ్యాస రచన పోటీల్లో ప్రతిభ చూపిన సిహెచ్.అను ఫ్లోరి, షేక్. సానియా, జాహ్నవిలకు సర్పంచ్ గ్రేస్ దేవానంద్, ఎంపీడీఓ యం.శ్రీదేవి, ఎంఈఓ సాంబశివరావు బహుమతులను అందజేశారు. కార్యదర్శి పి.క్రిష్ణ మూర్తి, ఐటీసీ ప్రథమ్ జిల్లా కోఆర్డినేటర్ వెంకట్రావు, ఐసీడీఎస్ సూపర్ వైజర్ సిహెచ్.సుభాషిణి, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

విశాలాంధ్ర-ముండ్లమూరు : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని తహసీల్దార్ ఎల్ లక్ష్మీనారాయణ అన్నారు. స్థానిక మండల కార్యాలయ సముదాయంలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ పర్యావం ణాన్ని రక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతూ ఉండడంతో ప్రజలు అల్లాడిపోతు న్నారన్నారు. అధిక ఉష్ణోగ్రతలో భూగర్భ జలాలు అడుగంటి ప్రజలు కష్టాలు ఎదుర్కొంటున్నారన్నారు. ఎంపీడీవో పి సునీత మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యత కోసం మొక్కలు నాటాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని చాలా వరకు తగ్గించాలని చెప్పారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో బి కల్పన, సీనియర్ అసిస్టెంట్ మాకినేని మురళి, ఈసీ జి శివరామకృష్ణ, నీటి సంఘం అధ్యక్షులు కంకణాల వెంకటరావు, మాజీ సర్పంచికొండవీటి సుబ్బారావు, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మన్నెపల్లి చిన్ని మృతి బాధాకరం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : సీఎస్‌పురం గ్రామానికి చెందిన మన్నెపల్లి చిన్ని మృతి బాధాకరమని కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు సోదరులు కదిరి ప్రకాశ్‌రావు, కదిరి పార్థసారథి అన్నారు. చిన్ని హైదరాబాద్‌లో ప్రైవేట్ హాస్పిటల్‌లో అనారోగ్యంతో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కదిరి ప్రకాశ్‌రావు, కదిరి పార్థసారథి గురు వారం సిఎస్ పురం లోని చిన్ని నివాస గృహానికి వెళ్లి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. చిన్ని తమ కుటుంబంతో గత నలభై సంవత్సరాలుగా తమ కుటుంబ సభ్యునిగా ఉండేవారని అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమన్నారు. చిన్ని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.

కనిగిరి ఎంపీడీవోగా ప్రభాకర్ శర్మ

విశాలాంధ్ర - కనిగిరి : కనిగిరి మండల నూతన ఎంపీడీవోగా గురువారం ప్రభాకర్ శర్మ బాధ్యతలు స్వీకరించారు. కనిగిరిలో ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్న హనుమంతరావు బదిలీపై పీసీ పల్లి వెళ్లగా పీసీపల్లిలో ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న ప్రభాకర్ శర్మ బదిలీపై కనిగిరికి వచ్చారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంనందు బాధ్యతలు స్వీకరించారు.

విపత్కర పరిస్థితుల్లో మానవ సాయం అవసరం

విశాలాంధ్ర-పామూరు : విపత్కర పరిస్థితులలో మానవ సాయం చేస్తే ఎదుటి వ్యక్తి ప్రాణాలను కాపాడే అవకా శాలు మెండుగా ఉంటాయి. మనకెందుకులే అని సగటు వ్యక్తులు ఆలోచించకుండా ప్రమాదాలు జరిగిన సమయంలో మానవతా దృక్పథంతో ప్రమాదానికి గురైన వ్యక్తులను దగ్గరలోని వైద్యశాలలకు తరలించి ప్రాణాలను కాపాడవచ్చును. అని ప్రతి ఒక్కరు గుర్తించాలని కనిగిరి డిఎస్పి సాయి ఈశ్వర్ యశ్వంత్, పామూరు సిఐ ఎం భీమా నాయక్, పామూరు ఎస్సై టికిషోర్‌బాబు తెలిపారు. గురువారం కనిగిరి నుంచి డీఎస్పీ వస్తున్న క్రమంలో వారికి కూత వేటు దూరంలో ఒక వ్యక్తి ప్రమాదానికి గురైన సంఘటన జరిగింది. వెంటనే స్పందించిన డిఎస్పి, సిఐ, ఎస్సైలు ప్రమాదానికి గురైన వ్యక్తిని పామూరు ప్రభుత్వ వైద్యశాలకు పోలీస్ వాహనంలోనే తరలించడంపై ప్రజలు అభినందిస్తున్నారు.

పీ-4 విధానం కార్యకలాపాలు బాపట్లలో ప్రారంభం

విశాలాంధ్ర-బాపట్ల : పి-4 విధానం కార్యకలా పాలు బాపట్ల జిల్లాలో మొదలయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి-4 విధానంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభ మయ్యాయి. బంగారు కుటుంబాలలోని లబ్ధిదారులకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందించేందుకు జిల్లా కలెక్టర్ వెంకట మురళి ప్రత్యేక చొరవ చూపారు. ముందుకు వచ్చిన మార్గదర్శిలను అనుసంధానిస్తూ ఫలాలు బంగారు కుటుంబాలకు అందేలా చర్యలు తీసుకున్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పి-4 విధానాన్ని రాష్ట్ర వ్యాప్తంగా బాపట్ల జిల్లా నుంచి ప్రారంభించారు. ఏప్రిల్ నెలలో బాపట్ల జిల్లా పర్యటనలో భాగంగా పర్చూరు నియోజకవర్గ చిన్నగంజాం మండలం కొత్తగొల్లపాలెం గ్రామంలో పి-4 విధానానికి శ్రీకారం చుట్టారు. సమా జంలో అత్యధిక ధనికులుగా ఆర్థిక అభివృద్ధి చెందిన వారిని మార్గదర్శిలుగా ప్రభుత్వం గుర్తించింది. అత్యంత నిరుపేదరికంలో జీవనం సాగిస్తున్న వారిని బంగారు కుటుంబాలుగా ఎంపిక చేసింది. బంగారు కుటుంబాలకు చేయూతనందించాలని మార్గదర్శిలను రాష్ట్ర ముఖ్యమంత్రి కోరడంతో పలువురు ముందుకు వచ్చారు. ఉప్పుగుండూరులోని ఆక్స్ ఫోర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 9వ తరగతి విద్యనభ్యసించడానికి బాలుడు గణేష్‌ని చేర్పించారు. మార్గదర్శిగా ఉన్న విక్రమ నారాయణ ఆ పాఠశాలకు రూ.50 వేలు ఫీజును చెల్లించి ప్రభుత్వం చేపట్టిన పి-4 విధానానికి శ్రీకారం చుట్టారు. మరి కొంతమందికి జీవనోపాధులు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ కు సమాచారం పంపారు. ఈ నేపథ్యంలో మార్గదర్శి విక్రమనారాయణను జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తితో మార్గదర్శిలంతా బంగారు కుటుంబాలకు అండగా నిలవాలని ఆయన కోరారు.

రాష్ట్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పేదవాడికి సంక్షేమ పథకాలు రాష్ట్రాభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమని జనసేన నాయకులు విస్సకోట సురేష్ అన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి అయిన సందర్భంగా బాపట్ల నియో జకవర్గంలో జనసేన పార్టీ నాయకులు విస్సకోట సురేష్ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. విస్సకోట సురేష్ ఆధ్వర్యంలో కర్లపాలెం మండలంలోని గణపవరం, నల్లమోతువారిపాలెం గ్రామాలలో మహిళలకు రంగవల్లుల పోటీలు నిర్వహించమన్నారు. బాపట్ల జనసేన పార్టీ కార్యాలయంలో ముందుగా కేకు కటింగ్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. కుటమి ప్రభుత్వం ప్రజాప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధించాలంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని తెలిపారు.

ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలి

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి పెంచాలని చందోలు ఎస్ఐ వెంకట శివకుమార్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం చందోలు గ్రామంలోని బండ్లమ్మ తల్లి ఆలయంలో ఎస్ఐ కుటుంబ సమేతంగా దేవస్థాన అధికారులతో కలిసి దేవత మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఓ జి.నరసింహమూర్తి, ఆలయ అర్చక స్వాములు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణంపై దృష్టి సారించాలి

విశాలాంధ్ర - వేమూరు : పర్యావరణ పరిరక్షణపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని తాసిల్దార్ సుశీల అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని గురువారం తాసిల్దార్ కార్యాలయంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ మొక్కల పెంపకం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించుకో వచ్చున్నారు. ఆమెతో పాటు టిడిపి నాయకులు జొన్నలగడ్డ విజయబాబు, ప్రసాద్, తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది ఉన్నారు.

కోటి మొక్కలు నాటడమే ప్రభుత్వ లక్ష్యం

- గత ప్రభుత్వంలో సీఎం పర్యటన అంటే మొక్కలు నరికారు
- మంత్రి గొట్టిపాటి రవికుమార్

విశాలాంధ్ర - అద్దంకి : మొక్కలను నాటి, వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ గురువారం సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా నియోజక వర్గంలోని జె.పంగులూరు మండలంలోని చందలూరులో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ తమ వంతుగా కనీసం ఒక మొక్కను నాటాలని పిలుపు నిచ్చారు. మొక్కలపై అందరూ మక్కువ పెంచుకోవాలని హితవు పలికారు. గత ప్రభుత్వ హయాంలో జగన్ పర్యటనల్లో వందల మొక్కలను నరికేశారని ఆరోపించారు. అనంతరం నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో కార్యకర్తల కుటుంబాలను మంత్రి గొట్టిపాటి పరామర్శించారు.

కార్యకర్తల కుటుంబానికి ఆర్థిక సాయం : కొరిశపాడు మండలం, తమ్మవరం గ్రామంలో వెంకట్రావు అనే పార్టీ కార్యకర్త ఇటీవలే ఆక్సిడెంట్‌లో మరణించగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సాయం చేశారు. ప్రతి ఒక్క తెలుగుదేశం కార్యకర్త పార్టీ సభ్యత్వం తీసుకోవాలని, తద్వారా వచ్చే ఇన్సూరెన్స్ కవరేజ్‌కి ప్రతి ఒక్కరూ అర్హులవుతారని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం అద్దంకి నియోజకవర్గ పరిధిలో ఈమధ్య కాలంలో వివిధ కారణాలతో మరణించిన పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన మంత్రి గొట్టిపాటి వారికి ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబాలకు పార్టీ, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.

బాపట్ల జిల్లాను పారిశ్రామిక రంగంగా తీర్చిదిద్దాలి

విశాలాంధ్ర-బాపట్ల: బాపట్ల జిల్లాను పారిశ్రామిక రంగంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. గురువారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో జిల్లా పరిశ్రమల ఎగుమతుల కమిటీ సమా వేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు జిల్లాలో పరిశ్రమల కోసం 202 దరఖాస్తులు చేసుకోగా కమిటీ పరిశీలించి దరఖాస్తులకు అనుమ తులు మంజూరు చేసిందన్నారు. 186 పరిశ్రమలకు రూ.5.72 కోట్ల రాయితీ సొమ్ము మంజూరైనట్లు కలెక్టర్ వివరించారు. జిల్లాలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను నెల కొల్పుటకు ఔత్సాహిక పారిశ్రా మిక వేత్తలను ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. పరిశ్రమల స్థాప నకు దరఖాస్తులు దాఖలు చేసుకున్న వారికి స్థలాల కేటాయింపులపై ప్రాంతాలను పరిశీలించాలన్నారు. ఇందు కొరకు ఔత్సాహిక పారిశ్రా మిక వేత్తలకు స్థలాలు కేటాయిం చాలని ఆర్డీవోలను ఆదేశించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో రాష్ట్రం ప్రథమ స్థానం సాధించే దుకు జిల్లా నుంచి అధికా రులు కృషి చేయాలని కోరారు. ఇప్పటికే వివిధ విభాగాలకు సంబంధి చిన అధికారులను నోడల్ ఆఫీసర్లుగా నియమించినట్లు తెలిపారు. జిల్లాలోని ప్రాధాన్య రంగాలకు సంబంధించిన వార్షిక పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్ర మంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ వై.రామకృష్ణ, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ నరసింహా రావు, నాబార్డ్ డీడీఎం రవికుమార్, ఎల్‌డియం శివ కృష్ణ, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, ఫ్యాప్సియా సభ్యులు భక్తవత్సలం పాల్గొన్నారు.

వీఓఏ నుంచి డ్వాక్రా రుణాలు రికవరీకి సీపీఐ డిమాండ్

- గ్రూపు సభ్యులతో ఏపీఎంకు వినతులు

విశాలాంధ్ర - సంతమాగు లూరు : సజ్జాపురంలోని డ్వాక్రా మహిళలకు చెందిన రుణాలను దుర్వినియోగానికి పాల్పడిన వీఓఏ అనూరాధపై చర్యలు తీసుకోవాలని ఆయా గ్రూపుల తరపున సీపీఐ సంతమాగులూరు మండల సమితి డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం గ్రూపు సభ్యులు వ్యక్తిగతంగా ఏపీఎం హనుమంతరావుకు వినతిపత్రాలు సమర్పించారు. సీపీఐ మండల కార్యదర్శి మల్లెల ఏసోబు, సహాయ కార్యదర్శి కాలేషాగారి ఖాదర్ బాషా మాట్లాడుతూ సజ్జాపురంలోని 8 గ్రూపులు (స్త్రీనిధి కోసం) 80మంది సభ్యులు నుంచి రూ.10.10లక్షల రుణాలు స్వాహ చేయగా, మరో ఆరుగురు సభ్యులకు చెందిన ఉన్నతి లోన్లు రూ.3లక్షలను వీఓఏ తన వ్యక్తిగత ఖాతాలో జమ చేయించుకున్నట్లు ఆధా రాలు ఉన్నాయి. అయినప్పటికీ ఆమెపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. సదరు మహిళ అజ్ఞాతంలోకి వెళ్లే వరకు పట్టించుకోకుండా వదిలే యడంపై ఆంతర్యం ఏమిటి అని నిలదీశారు. సీపీఐ తరపున బాధిత డ్వాక్రా మహి ళలకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. అవినీతికి పాల్పడిన వీఓఏ, సీసీ, బ్యాంకు మేనేజర్‌పై చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘ టనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. పొదుపు సంఘాలకు ఎప్పటి లానే అన్ని రకాల రుణాలు మంజూరు చేయాలని ఏపీఎంకు విజ్ఞప్తి చేశారు.

ప్రతిభా అవార్డుకు విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : ప్రభుత్వం గురువారం ప్రకటించిన డాక్టర్ ఏ.పి.జె.అబ్దుల్ కలామ్ ప్రతిభా అవార్డుకు పిట్టలవానిపాలెం మండలం రెడ్డిపాలెం విజేత విద్యాలయం పాఠశాలకు చెందిన విద్యార్థి రాచూరి ప్రియ రంజిత ఎంపికైనట్లు ఆ పాఠశాల యాజమాన్యం వారు గురువారం తెలి పారు. ఈ ప్రతిభా అవార్డులు ప్రారంభించిన సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం తమ విజేత విద్యాలయం విద్యార్థులు గెలుస్తూనే ఉన్నారని తెలిపారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్ ప్రతిభా అవార్డుకు ఎంపికైన విద్యార్థి రాచూరి ప్రియ రంజితకు విజేత విద్యాలయం యాజమాన్యం, అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దటమే లక్ష్యం

విశాలాంధ్ర - చెరుకుపల్లి : విద్యార్థులలో జాతీయతా భావం పెంపొందించి సమా జంలో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా మా లోటస్ పబ్లిక్ స్కూల్ పని చేస్తుందని పాఠశాల డైరెక్టర్ అన్నం శ్రీనివాసరావు అన్నారు. గురువారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ గ్రామీణ ప్రాంతంలో అన్ని వర్గాల వారికి అందుబాటు ఫీజులు నాణ్యా మైన విద్యను అందించడమే లక్ష్యంగా పాఠశాలను ప్రారంభిం చడం జరిగింద న్నారు. విద్యార్థులు అంటే కేవలం మార్కులతోనే ప్రామాణి కంగా కాకుండా వారిలో దాగివున్న నైపుణ్యాన్ని వెలికి తీసి వాటిలో వారిని నిష్ణాతులుగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. విశాలమైన తరగతి గదులు, ఎంతో అనుభవంకలిగిన ఉపాధ్యాయులు, ఏ పాఠశాలలోనూ లేని విధంగా పెద్ద ఆట స్థలం, దూర ప్రాంతం నుండి వచ్చే విద్యార్థులకు బస్సు సౌకర్యం, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తదితర ముఖ్యాంశాలుగా తమ బోధన సాగుతు ందని వారు తెలిపారు. శుక్రవారం సాయంత్రం రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, శాసనసభ్యులు నక్కా ఆనంద్ బాబు, రాజ్యసభ సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ తదితర నాయకుల చేతులమీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కొమ్మూరు వెంకటేష్, మరి వాడ పావని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

విశాలాంధ్ర - నిజాంపట్నం : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పెంచాలని ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యా వరణ దినోత్సవం - వన మహోత్సవం సందర్భంగా గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నాగలక్ష్మి మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యత, వాతావరణంలో కాలుష్య నివారణకు మొక్కలు నాటటం ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ లక్ష్మి కాంతమ్మ, నిజాంపట్నం పంచాయతీ కార్యదర్శి మోడి శ్రీనివాసరావు, ఎన్ఆర్ఈజీఎస్ టీఏ జాఫర్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.